


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 211 | ది. 25-10-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## ఒడిశాలో తీరం దాటనున్న 'దానా'

● విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా

**విజయవాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** ఐఎండి సూచనల ప్రకారం వాయువ్య బంగాళాఖాతంలోని తీవ్రతుపాన్ 'దానా' పారాదీప్ (ఒడిశా)కి 180కిమీ., ధమ్రా(ఒడిశా)కు 210 కిమీ., సాగర్ ద్వీపానికి (పశ్చిమ బెంగాల్) 270 కిమీ దూరంలో కేంద్రీకృతమైందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా న 6 గంటల్లో గంటకు 12 కి.మీ వేగంతో కదులుతుందన్నారు. ఇది ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ గురువారం (అక్టోబర్24) అర్ధరాత్రి నుంచి శుక్రవారం (అక్టోబర్25) ఉదయంలోపు పూరీ-సాగర్ ద్వీపం మధ్య భిటర్కానికా మరియు ధమ్రా (ఒడిశా) సమీపంలో తీరం దాటే అవకాశం ఉందన్నారు. సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సిసోడియా సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

### భూసేకరణ సమస్యలు మూడు నెలల్లో పరిష్కరించాలి

# అధికారులకు సిఎం ఆదేశం



**అమరావతి,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రగతి పరుగులకు మార్గం సుగమం చేసేలా హైవే ప్రాజెక్టు అథారిటీ అధికారులు, పనులు చేపట్టిన నిర్మాణ సంస్థలు పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. స్వర్ణచతుర్భుజి రహదారుల తరువాత దేశంలో వచ్చిన మార్పులను గుర్తుంచుకుని ప్రాజెక్టులు పూర్తిచెయ్యాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న నేషనల్ హైవే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. సమీక్షకు రాష్ట్ర, నేషనల్ హైవే అధికారులు, వివిధ ప్రాజెక్టుల పనులు చేస్తున్న ఏజెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుతం 129 నేషనల్ హైవే ప్రాజెక్టుల పనులు జరుగుతుండగా, 3,300 కి.మీ మేర రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారులు వివరించారు. మొత్తం రూ.76,000 కోట్ల ఎన్ హెచ్ పనులు జరుగుతున్నట్లు వివరించారు. ఇవి కాకుండా రానున్న రోజుల్లో మరో రూ. 30 వేల కోట్ల కొత్త ప్రాజెక్టులు కూడా చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు. సమీక్షలో ఆయా పనుల ప్రస్తుత పరిస్థితి, నిర్దేశిత లక్ష్యం, ప్రస్తుతం పనులు జరుగుతున్న తీరు, పరిష్కరించాల్సిన సమస్యలపై చర్చించారు. ప్రాజెక్టులు మంజూరు అయినా భూసేకరణ పూర్తి అవ్వకపోవడం వల్ల 260 కి.మీ కు చెందిన రూ. 4,766 కోట్ల విలువైన 11 ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఫారెస్ట్ క్లియరెన్స్ లు, భూ సేకరణ, కోర్టు కేసుల కారణంగా ఈ ప్రాజెక్టుల పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. బెంగుళూరు-కడప-విజయవాడ ఎక్స్ ప్రెస్ వే 9వ ప్యాకేజీలో 7.5 కి.మీ నిర్మాణానికి సంబంధించి అటవీ శాఖ నుండి అనుమతులు రావాల్సి ఉందని అధికారులు తెలిపారు. కడప %-% చిన్నఓరంపాడు మధ్య రూ. 1,222 కోట్లతో నిర్మిస్తున్న 64.2 కి.మీ రోడ్డు, చిన్నఓరంపాడు-రేణిగుంట మధ్య రూ. 1,032 కోట్లతో నిర్మిస్తున్న 57 కి.మీ రోడ్డు పనులకు అటవీ శాఖ అనుమతులు రావాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇలా మొత్తం 260 కి.మీ.కు నేషనల్ హైవేలకు సంబంధించి కోర్టు కేసులు, భూ సమీకరణ, పరిహారం, స్టేటస్ కో ఆర్డర్స్ కారణంగా పనులు పెండింగులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ సమస్యలను మూడు నెలల్లో పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సిఎం ఆదేశించారు. పనులు చేస్తున్న వివిధ సంస్థల ప్రతినిథులు తమ సమస్యలు వివరించారు. దీంతో అన్ని శాఖల మధ్య సమన్వయంతో పనులు వేగంగా పూర్తి చేయడానికి ఒక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం ప్రకటించారు. 9 మందితో నేషనల్ హైవే, ఫారెస్టు, రైల్వే, రెవెన్యూ, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సిఎం తెలిపారు. దీనితో పాటు అన్ని విభాగాలతో కలిపి ఒక పోర్టల్ ఏర్పాటు చేసి సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతామని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చే ప్రత్యేక పోర్టల్ ద్వారా ఇలాంటి సమస్యలకు సత్వర పరిష్కారం ద్వారా హైవే ప్రాజెక్టుల పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. కాంట్రాక్టర్లు హైవేలలో నిర్మాణాలకు అవసరమైన ఇసుకను ఉచితంగా తీసుకువెళ్లవచ్చని సిఎం తెలిపారు. అదేవిధంగా హైవే ప్రాజెక్టుల్లో అవసరమైన గ్రావెల్ కోసం నిర్మాణ సంస్థలకు అవసరమైన అనుమతులు సులభంగా వచ్చేలా చేస్తామని సిఎం తెలిపారు. అయితే అనుకున్న లక్ష్యం మేరకు ఎవరు పనులు చేయకపోయినా సమీక్షించి తగు చర్యలు తీసుకుంటామని సిఎం తెలిపారు. వేగంగా హైవే ప్రాజెక్టులు పూర్తి చేయడం తమ ప్రభుత్వం ప్రధాన లక్ష్య మని సిఎంఅన్నారు. ప్రతి మూడు నెలలకు పనులపై సమీక్ష చేస్తామని తెలిపారు. కేంద్రం చేపట్టిన భారత మాల ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలో 3 ప్రాజెక్టులు 6 లేన్ల రోడ్లతో ఉన్నాయి. రాయపూ-ర్-విశాఖపట్నం, చిత్తూరు-తచ్చూరు, బెంగళూరు-కడపకు 6 లేన్ల రోడ్ల నిర్మాణం జరుగుతోంది. మొత్తంగా 518 కి.మీ మేర రాష్ట్రంలో 6 లేన్ల రహదారుల నిర్మాణం జరుగుతోంది. అలాగే 4 లేన్ల పనులు జరుగుతున్న ప్రాజెక్టులు 4 ఉన్నాయి. బెంగళూరు-చెన్నై, హైదరాబాద్-విశాఖపట్నం, సోలాపూర్-కర్నూలు-చెన్నై, నాగపూర్-విజయవాడ ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని అధికారులు వివరించారు. రూ.26,000 కోట్లతో 189 కి.మీ విస్తీర్ణంలో అమరావతి అవుటర్ రింగ్ రోడ్, రూ. 300 కోట్లతో 56 కి.మీ మేర కుప్పం- హొసూరు-బెంగుళూరు నాలుగు లైన్ల రోడ్, మూలపేట నుంచి విశాఖ వరకు రూ. 8,300 కోట్లతో 165 కి.మీ మేర 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ కోస్టర్ హైవే, హైదరాబాద్ -విజయవాడ మధ్య 226 కి.మీ రోడ్డును రూ. 8 వేల కోట్లతో 4 లైన్ల నుంచి 6 లేదా 8 లేన్లుగా పెంచే ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందని తెలిపారు. నేషనల్ హైవే రోడ్ల ప్రాజెక్టుల లో బ్రిడ్జిలు నిర్మించే స్ట్రక్చర్స్కు గేట్లు పెట్టడం ద్వారా నీటిని నిల్వఉంచే అవకాశాలను, సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇలా చెక్ డ్యాం తరహాలో నీటిని నిల్వ చేస్తే గ్రౌండ్ వాటర్ పెరగడంతో పాటు......ఆ ప్రాంత నీటి అవసరాలు తీరుతాయని...ఈ విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సిఎం సూచించారు. మళ్లీ మూడు నెలల తరువాత ఆయాప్రాజెక్టులపై సమీక్ష చేసి ప్రోగ్రస్ ను లెక్కిస్తామని సిఎం అధికారులకు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులకు తెలిపారు.

# ఉచిత ఇసుక విధానంకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

● ఉచితంగా ఇసుక ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.. ● అక్రమంగా రవాణాచేస్తే వాహనాలను సీజ్ చేయడంతోపాటు పిడి యాక్ట్ సైతం అమలుచేస్తాం... ● ముసునూరు మండలం వలసపల్లిలో ఇసుక రీచ్ ను ప్రారంభించిన రాష్ట్ర గృహ నిర్మాణం మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి





**ఏలూరు/ముసునూరు,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** ప్రజలకు పారదర్శకంగా ఎటువంటి అబ్బందులు లేకుండా ఉచిత ఇసుక సరఫరాకు నిర్దేశించిన ఉచిత ఇసుక పాలసీకి ప్రభుత్వం కట్టుబడివుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. గురువారం ముసునూరు మండలం వలసపల్లి, యల్లాపురం గ్రామలలో ఉచిత ఇసుక రీచ్ లను ఆయన ప్రారంభించారు. తొలుత రాష్ట మంత్రి కొలుసు పార్థసారధి కి నూజివీడు ఆర్డిఓ యం. వాణి పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఐదేళ్లుపాటు ఇసుకను ఇస్టారాజ్యంగా త్రవ్వేశారని, అంతటితో ఆగకుండా ఇసుక ధరలు పెంచి ప్రజలు, నిర్మాణదారులపై భారం మోపారన్నారు. అయితే ప్రజలకు ఇసుక కొనుగోలు బారం కాకూడదని, నిర్మాణ రంగానికి ఊతం ఇవ్వాలన్న ఆలోచనతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీమేరకు కూటమి ప్రభుత్వం రాగానే ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చామన్నారు. అయితే జూలై మాసం నుంచి అధిక వర్షాలు , వరదలు మూలంగా రాష్ట్రంలో నదులన్నీ జలకళతో నిండిపోయాయన్నారు. దాంతో ఇసుక తీయడానికి ఆటంకాలు ఏర్పడి, కొంత అందుబాటులోకి రాకపోవడం జరిగిందన్నారు. ఇలా రకరకాల ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఇప్పుడున్న రీచ్ లతోపాటు రాష్ట్రంలో మరో 108 కొత్త రీచ్ లకు ప్రభుత్వం అనుమతిచ్చిందన్నారు. తద్వారా ఇసుక సరఫరా పెంచడానికి అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా ఇసుక లభ్యతను మెరుగుపరచడానికి అక్రమ రవాణా నిరోధించి నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఉచిత ఇసుక విధానంలో ప్రభుత్వం మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. సీనరేజ్, డి.ఎం.ఎఫ్. మెరిట్ ఫీజులకు మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీనివలన టన్నుకు రూ. 88/-లు చెల్లించవలసివుండేదని దీనిని రద్దుచేయడం మూలంగా రూ. 265 కోట్లు ప్రభుత్వంపై భారమైనప్పటికీ రద్దుచేయడం జరిగిందన్నారు. ప్రజలు ఎవరైనా తమ గృహనిర్మాణాలకు అవసరమైన ఇసుకను సొంతంగా లోడింగ్ కోసం లేబరు,ట్రాక్టర్లు వినియోగించుకొని ఇసుకను తీసుకువెళ్లేందుకు ప్రభుత్వానికి అభ్యంతరం లేదన్నారు. అయితే స్థానికంగా ఎప్పటినుంచో ఇసుక లోడింగ్ పై జీవనోపాధి చేసుకుంటున్న కార్మికులు లోడింగ్ చార్జీల కోసం రూ. 400/-లు కోరడం జరిగిందని ఈ పనులపై ఆధారపడి ఉన్నారు కాబట్టి, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ స్థాయిలో కార్మికులకు లోడింగ్ చార్జి ఎంతమేర తగ్గించ కలిగే పరిస్థితివుందో పరిశీలించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ట్రాక్టర్లు రవాణాచార్జి ఎక్కువ వసూలు చేస్తున్నారని తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. దీనిపై గ్రామ దూరాన్నిబట్టి సబబు అయిన ధర వసూలు చేయాలని ఇష్టారాజ్యంగా వసూలు చేసేందుకు వీలులేదని ఆయన స్పష్టం చేశారు. దీనిపై ట్రాక్టర్ల యజమానులు సమావేశమై ధర నిర్ణయించి వివరాలను సబ్ కలెక్టర్ కు అందజేస్తే వారు ఉప రవాణా కమీషనరు వారి పరిశీలనకు పంపడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఇసుక రీచ్ వద్ద విఆర్ఓ, సచివాలయ సిబ్బందిని పర్యవేక్షణకు ఉంచడం జరుగుతుందన్నారు. రీచ్ కు వచ్చే ట్రాక్టర్ నెంబరు, డ్రైవర్ పేరు, ఫోన్ నెంబరు, ఎవరికి ఇసుక రవాణా చేస్తున్న భవనయజమాని వివరాలు నమోదు చేయడంజరుగుతుందన్నారు. ఆవివరాలను సంబంధిత గ్రామాల్లో సచివాలయ సిబ్బందిచే క్రాస్ చెక్ చేయడం జరుగుతుందన్నారు. అందులో ఏమైనా వ్యత్యాసాలు ఉంటే ఆ ట్రాక్టర్లను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రాక్టర్లో ఇసుక తీసుకువెళ్లి లారీల్లో లోడింగ్ చేయడం వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా, అధిక ధరకు ఇసుకను విక్రయించినా అటువంటి వారిపై పిడియాక్ట్ అమలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలకు అవసరమైన ఇసుకను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిని ప్రభుత్వం ఒక భాద్యతగా తీసుకుందని ముఖ్యమంత్రి స్థాయిలో ఉచిత ఇసుక విధానం పర్యవేక్షింపబడుచున్నదన్నారు. తొలుత ఇసుక లోడింగ్ చేస్తున్న కార్మికులతో లోడింగ్ చార్జీల విషయంపై రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి చర్చించారు.

# హైదరాబాద్ ఫార్మా రాజధాని

● ఫార్మా రంగంలో టెక్నాలజీకి పెద్ద పీఠ



**కూకట్ పల్లి,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** ఫార్మా ఇండియా ఎక్స్ పో 2024 కార్యక్రమాన్ని అక్టోబర్ 24, 25, 26 తేదీల్లో హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా డాక్టర్ టీవీ నారాయణ (ప్రెసిడెంట్ SEAR ఫార్మా),అతిథిగా వాసుదేవ్ రావు (వైస్ ప్రెసిడెంట్ ఇండియన్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్), విశిష్ట అతిథిగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి, గౌరవ అతిథిగా డాక్టర్ వై శ్రీధర్ రెడ్డి (ఏఐ శాస్త్రవేత్త, బోస్టన్ విశ్వవిద్యాలయం) హాజరయ్యారు. ఈ ఎక్స్ పోలో 250 స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. పలు కంపెనీలకు సంబంధించిన ఆవిష్కరణలను స్టాల్స్ లో చూపించారు. పలు ప్రోడక్ట్స్ కు ప్రశంసలు దక్కుతున్నాయి.ఈ కార్యక్రమం గురించి జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి మాట్లాడారు. ఈ స్టాల్స్ లో ఉన్న ప్రోడక్ట్స్, ఆవిష్కరణలు చూస్తుంటే ఫార్మా రంగంలో టెక్నాలజీ ఎంత ఎదిగిందో అర్థం అవుతూ ఉందన్నారు. ఇక హైదరాబాద్ ను ఫార్మా రంగంలో ఓ ల్యాండ్ మార్క్ గా మార్చడానికి అందరూ చేతులు కలపాలని సూచించారు. భారత క్రికెట్ రంగానికి సచిన్ టెండూల్కర్ ఎలాగైతే కవర్ పేజీలా ఉన్నారో.. భారత బయో ఫార్మా రంగానికి హైదరాబాద్ కవర్ పేజీగా మారిందన్నారు. ప్రపంచంలోనే ఫార్మా కంపెనీల క్యాపిటల్‌గా హైదరాబాద్ ను తీర్చిదిద్దడానికి అడుగులు పడుతున్నాయి, గత 30, 40 సంవత్సరాలుగా ఎన్నో ఫార్మా పరిశ్రమలు హైదరాబాద్ లో స్థాపించారని వివరించారు. ఆ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది ప్రాణాలను కాపాడాయి. వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. హైదరాబాద్‌ను ఫార్మా రంగంలో పెట్టుబడులకు స్వర్గధామంలా తయారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు కూడా ఉంది.జీనోమ్ వ్యాలీలోని వివిధ ఫార్మా కంపెనీల దిగ్గజాలతో మరిన్ని పెట్టుబడులు రాబట్టాలని పిలుపును ఇచ్చారు దుండ్ర కుమారస్వామి. ఈ రంగంలో కొత్త కొత్త ఆవిష్కరణలు కూడా చాలా కీలకమన్నారు. ప్రస్తుతం దేశీయ ఫార్మా రంగం వార్షిక టర్నోవర్ 6,500 కోట్ల డాలర్లు ఉండగా.. 2047 నాటికి 45,000 కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. నగరంలో దాదాపు 300 ఫార్మా కంపెనీలు ఔషధాలను తయారు చేస్తున్నాయి. ఇందులో చాలా కంపెనీలు అమెరికా, ఐరోపా దేశాలతోపాటు ఇతర అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి చేస్తున్నాయి. ఫార్మా రంగంలో మరింత అభివృద్ధిని సాధించాలంటే పర్యావరణ హిత పరిశ్రమలను నెలకొల్పాల్సిన అవసరం కూడా ఉందన్నారు దుండ్ర కుమారస్వామి.

# పెట్టుబడులు పెట్టేందుకు జర్మనీలోని రైన్లాండ్ రాష్ట్రం ఆసక్తి: మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యాలకు జర్మనీలోని రైన్లాండ్ రాష్ట్రం ఆసక్తి కనబర్చిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రైన్లాండ్ కు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృదం ఆ రాష్ట్ర ఆర్థిక, రవాణా, వ్యవసాయ, వినికల్చర్ మంత్రి డానియేలా ష్మిట్ ఆధ్వర్యంలో గురువారం నాడు సచివాలయంలో శ్రీధర్ బాబుతో బేటీ అయింది. ఈ సమావేశంలో చెన్నైలోని జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేలా కూఫ్లెర్, హైదరాబాద్ గౌరవ కాన్సుల్ అమితా దేశాయ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రసాయనాలు, ఫార్మా ఉత్పత్తి, బయోటెక్నాలజీ, వ్యాక్సిన్‌లు, ప్యాకేజింగ్, పౌల్ట్రీ, వ్యవసాయం, ఆటోమొబైల్స్, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లో భాగస్వాములు అవడం, పెట్టుబడులు పెట్టే అవకాశాలపై చర్చ జరిగింది. సులభతర వాణిజ్య విధానాలు, తక్షణ అనుమతుల జారీలో తెలంగాణా అగ్రగామిగా ఉందని శ్రీధర్ బాబు ప్రతినిధి బృందానికి తెలిపారు. నూతన ఆవిష్కరణలు, ఆధునిక తయారీ, పరిశోధనలను ప్రోత్సహించే ప్రపంచ స్థాయి వ్యవస్థను నిర్మించడంపై రాష్ట్రం దృష్టి పెట్టిందని ఆయన వెల్లడించారు. రెండు ప్రాంతాల మధ్య సారూప్యతలను గుర్తించడం ద్వారా, పరస్పర ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తే బాగుంటుందని శ్రీధర్ బాబు సూచించారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా పెట్టుబడులకు తెలంగాణా ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలుస్తోందని ఆయన చెప్పారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యతతో పాటు అత్యున్నత మౌలిక సదుపాయాలతో పరిశ్రమ దృష్టిని ఆకర్షిస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ లో జరిగే బయో ఏషియా-2025 సదస్సుకు హాజరు కావాలని శ్రీధర్ బాబు కోరారు. రైన్లాండ్, తెలంగాణా రాష్ట్రాలు ఇకపై 'సిస్టర్ స్టేట్' సహకార సంబంధాలు కలిగి ఉండాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. రైన్లాండ్ ను సందర్శించి అక్కడి అభివృద్ధిని పరిశీలించాలని ష్మిట్ బృందం శ్రీధర్ బాబును ఆహ్వానించింది. సమావేశంలో టీజీఐఐసీ ఎండి విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర లైఫ్ సైన్సెస్ విభాగం సిఇఓ శక్తి నాగప్పన్ లు పాల్గొన్నారు.

# అక్రమంగా ఫుట్ బాల్ అసోసియేషన్ ను అక్రమించుకున్న వైసిపి పెద్దలు

● అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొసరాజు గోపాల కృష్ణ ● నిజ ఓటర్ల జాబితాతో తాజాగా ఎన్నికలు నిర్వహించాలని వినతి ● రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు జోక్యంతోనే కోటగిరి శ్రీధర్ అక్రమాల తెర ● వైసిపి నేతల కబంధ హస్తాల నుండి ఎపి ఫుట్ బాల్ అసోసియేషన్ కు విముక్తి కలిగించాలి



**విజయవాడ, అక్టోబరు 24 (వార్తాప్రభ) :** తమ స్వార్థం కోసం క్రీడా సంఘాలను అక్రమించుకున్న నాటి వైసిపి ప్రభుత్వ పెద్దల ఆగడాలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలని ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొసరాజు గోపాల కృష్ణ కోరారు. విజయవాడలో పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ కు నిజ ఓటర్ల జాబితాతో తాజాగా ఎన్నికలు నిర్వహించాలని విన్నవించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు ఈ విషయంలో జోక్యం చేసుకుని నిజ నిర్ధారణ జరపాలని, వ్యవస్థలను పక్కదారి పట్టించి ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా చెలామణి అవుతున్నమాజీ ఎంపి కోటగిరి శ్రీధర్ అక్రమాలపై విచారణ కమిటీ వేయాలని కొసరాజు డిమాండ్ చేసారు. మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్, డేనియల్ ప్రదీప్ లు శాప్, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రాథమిక సభ్యత్వం లేకుండానే వివిధ జిల్లాల్లో దొంగ సొసైటీ రిజిస్ట్రేషన్‌లను నమోదు చేసారన్నారు. తిరుపతిలోని ఒక హోటల్‌లో అక్రమంగా సమావేశాలు ఏర్పాటు చేసి, ఎంపీ పదవిని దుర్వినియోగం చేశారని మాజీ ఎంపీ మిథున్ రెడ్డి సహకారంతో జరిగిందన్నారు . కేవలం అధికార మదంతో వ్యవస్థాపక సభ్యులను బెదిరించి, జరుగుతున్న అక్రమాలపై నాడు పెదవి విప్పే ధైర్యం కూడా లేకుండా చేసారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ లో జరిగిన పరిణామాలు రాష్ట్ర, భారతీయ క్రీడల చరిత్రలో అత్యుత్తమ-కేస్ స్టడీగా నిలుస్తాయనటంలో ఎటువంటి సందేహం లేదని ఈ సందర్భంగా కొసరాజు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సంయిక్త కార్యదర్శి రాయిడు నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు నెల్లూరు దీపక్ రాజ్, దత్తారావు, ఎన్ టి ఆర్, కృష్ణా జిల్లాల అధ్యక్షులు మోటూరి సుబ్బరాజు, అనందలాల్ , విఎస్ఎస్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు శుక్రవారం దీపావళి బోనస్ చెల్లింపు

● బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల ● గత ఏడాది కన్నా ఇది రూ. 50 కోట్లు అధికం ● ఒక్కొక్క కార్మికునికి రూ.93,750 బోనస్ చెల్లింపు ● శుక్రవారం మధ్యాహ్నం కల్లా కార్మికుల ఖాతాల్లో బోనస్ జమ ● రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** దీపావళి బోనస్ గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్. (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ ను నేడు (శుక్రవారం) సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై సమీక్ష సందర్భంగా ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750 లు అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుంది. జే.బీ.సీ.సీ.ఐ. విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్ ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటోంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలిచ్చారు. **ఈ నెలలో దీపావళి బోనస్ తో కలిపి కార్మికులకు దాదాపు రూ.1250 కోట్ల చెల్లింపులు..** కాగా ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద 796 కోట్ల రూపాయలను కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్షా 90 వేల రూపాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి 25వేల రూపాయలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,450లు లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్ల ను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల రూపాయల వరకు అందుకున్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆదేశాలపై సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాటు చేయాలని ఆయన పర్సనల్ మరియు ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సి.ఎం.సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన బండి రమేష్ గొట్టుముక్కల



**కూకట్ పల్లి,అక్టోబర్24 (వార్తప్రభ):**కూకట్ పల్లి నియోజక వర్గం లోని వివిధ డివిజన్ లకు చెందిన దాదాపు 15 మంది కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు 5లక్షల 90వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ , గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య ,కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి గొట్టుముక్కల వెంకటేశ్వర రావులకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బ్రహ్మోత్సవ ఉత్సవాలలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 24 (వార్తాప్రభ):**చందానగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఏకోనత్రింశ 29వ బ్రహ్మోత్సవ ఉత్సవాల్లో చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ చందానగర్ డివిజన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యలతో ఉండాలని దేవుడిని ప్రార్థించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ నాయకులు రఘునాథ్ రెడ్డి దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# ఝూన్సీ రెడ్డి ని పరామర్శించిన జర్నలిస్టులు



**తొర్రూర్ అక్టోబర్ 24 (వార్తా ప్రభ)**ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు గాయపడి ట్రీట్మెంట్ చేయించుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డిని గురువారం, తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, సహచర జర్నలిస్టులు, వేల్పుల మహేష్ వీరాంజనేయులు పల్లె దేవేందర్ వేల్పుగొండ రమేష్, హైదరాబాదులోని ఆమె స్వగృహంలో కలిసి, ఝూన్సీ రెడ్డిని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా, సంఘటన జరిగిన విధానాన్ని ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఝూన్సీ రెడ్డి మాట్లాడుతూ, నెల రోజుల తర్వాత తిరిగి మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వస్తానని, అప్పటివరకు ఎవరు అధైర్యపడవలసిన పని లేదన్నారు. డాక్టర్ల సలహా మేరకే తను హైదరాబాదులో, ఆమె నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్నానని, తెలిపారు. ఎన్ని బాధలు ఎన్ని కష్టాలు వచ్చినా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల రుణాన్ని తప్పకుండా తీర్చుకుంటానని ఆ దేవుడు ఆశీస్సులతో త్వరలోనే నియోజకవర్గానికి వస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రోడ్లపై వ్యభిచారులను తనిఖీల్లో గుర్తించి ఎమ్మార్వో వద్ద బైండోవర్





**కూకట్ పల్లిబీఅక్టోబర్ 24 (వార్తప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం వివిధ ప్రాంతాలలో రోడ్లపై వ్యభిచారం నిర్వహిస్తున్న పలువురి పోలీసులు అరెస్టు చేశారు. బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ శ్రీనివాసరావు నేతృత్వంలో ఆయా పరిధిలోని కొందరు బస్టాప్ ల వద్ద విటులను ఆకర్షించి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న మహిళలను గుర్తించి ప్రత్యేకతనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బాలానగర్ డీసీపీ సురేశ్ కుమార్ సూచన మేరకు ఏసీపీ శ్రీనివాసరావు నేతృత్వంలో లా అండ్ ఆర్డర్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో రోడ్డుపై వ్యభిచారం నిర్వహించే వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో భాగ్యనగర్ కాలనీ బస్టాప్ వద్ద 31 మంది మహిళలను,నలుగురు ట్రాన్స్ జెండర్స్ ను అదుపులోకి తీసుకున్నారు.అనంతరం కూకట్ పల్లి ఎమ్మార్వో సమక్షంలో వీరిని బైండోవర్ చేసినట్లు ఏ.సి.పి.శ్రీనివాసరావు తెలిపారు.

# అత్యవసర సమయంలో 100 డయల్ చేయండి!!

- ఈవ్ టీజింగ్ చేస్తే షీ టీంను సంప్రదించండి
- ఆన్ లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి
- ఉన్నతమైన డాక్టర్లుగా సమాజానికి సేవలు అందించండి
- గోదావరిఖని ఏసిపి మడత రమేష్





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**ఈవ్ టీజింగ్ చేస్తే 100 డయల్ చేయండి అని మెడికల్ విద్యార్థులకు సూచించారు గోదావరిఖని ఏసిపి మడత రమేష్. ఈ మేరకు గురువారం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) కళాశాలలో పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా షీ టీం, ఆంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏసీపీ రమేష్ మాట్లాడుతూ.... పోలీస్ శాఖ ప్రత్యేకంగా లైంగిక వేధింపు సమస్యల పరిష్కారం కోసం షీ టీం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు భయపడకుండా వేధింపులు జరిగితే 6303923700 నెంబరుకి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఆన్ లైన్ మోసాలకు గురి అయితే సైబర్ క్రైమ్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో ప్రమాద సమయంలో పోలీసుల కోసం డయల్ 100 చేయాలన్నారు. ఉన్నతమైన డాక్టర్లుగా సమాజానికి సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు, గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, 2 టౌన్ సిఐ ప్రసాద్ రావు, షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ మల్లన్న, కానిస్టేబుల్ స్నేహలత, కళాశాల హెచ్.ఓ.డి.లు, లెక్చరర్లు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి - శాసనసభ్యులు గాంధీ



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 24 (వార్తాప్రభ):**గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కాజాగుడా కి చెందిన రమేష్ బాబు కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీ.ఎం.ఆర్.ఎఫ్-ఎల్.ఓ.సి) ద్వారా మంజూరైన 1,50,000 /- ఒక లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీ.ఎం.ఆర్.ఎఫ్-ఎల్.ఓ.సి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినవి అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని..పీఏసీ చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుడి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేయండి

**- వివిధ శాఖ అధిపతులకు శాసనసభ్యులు అరిక పూడి గాంధీ ఆదేశం.**






**-శేరిలింగంపల్లి,అక్టోబర్ 24 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి జోనల్ స్థాయిలో ఆయా శాఖలతో సమన్వయ సమావేశం జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జోనల్ కార్యాలయంలో జరిగింది . సమన్వయ సమావేశానికి పోలీసు,ట్రాఫిక్,ఇంజినీరింగ్,ఆర్అండ్‌బీ, ఇరిగేషన్,రెవిన్యూ,విద్యుత్, బయోడైవర్సిటీ,పట్టణ ప్రణాళిక,ఎస్ఆర్‌డీపీ, జలమండలి,హెచ్ఆర్‌డీసీఎల్,హెల్త్?, పారిశుద్ధ్యం సహా పలు విభాగాధిపతులు పాల్గొన్నారు.ఈ సమన్వయ సమావేశానికి పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పలు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. నానాటికీ పెరుగుతున్న జనాభా ట్రాఫిక్ వాహనాల వినియోగం ప్రజా సౌకర్యాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా కృషి చేయటం ద్వారా మరిన్ని సత్ఫలితాలు నమోదవుతాయన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు నివసించే ప్రాంతంగా ఐటీ పరిశ్రమలకు వేదికగా ఉన్నందున సమస్యలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి పనులను మరింతగా వేగవంతం చేయాలన్నారు. రహదారుల విస్తరణ,కూడళ్ల అభివృద్ధి,డ్రైనేజీ సమస్యలు, రహదారులపై గుంతలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని , సమన్వయం లోపిస్తే ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయని పీఏసీ ఛైర్మన్ గాంధీ పేర్కొన్నారు.ప్రధాన రహదారులపై ఉన్న ఫుట్ పాత్‌ల ఆక్రమణలను తొలగించాలని,పాదచారుల భద్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని,చెరువుల సుందరీకరణ,పార్కుల అభివృదిని చేపట్టాలని సూచించారు.గంగారం హనుమాన్ దేవాలయం నుంచి అపర్ణ వరకు వంద ఫీట్ల రోడ్డు, శ్రీదేవీ థియేటర్ రహదారి విస్తరణ సహా లింక్ రహదారుల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు.అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరు కోసం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని,అభివృద్ధే ప్రధాన అజెండాగా ముందుకు సాగాలని పీఏసీ ఛైర్మన్ గాంధీ స్పష్టం చేసారు.జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ రహదారుల విస్తరణకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంబాల మార్పును వేగవంతం చేపట్టాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి గాను జంక్షన్‌లను మరింతగా విస్తరించాలని, ఉపయోగంలో లేని,ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్న బస్సు షెల్టర్ల తొలగించనున్నామన్నారు. లింగంపల్లి రస్తాలో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని,లింగంపల్లి రస్తా నుంచి కూకట్‌పల్లి వరకు సర్వీసు రోడ్డును నిర్మించాలని జోనల్ కమీషనర్ పేర్కొన్నారు. పలు చెరువులలో డ్రైనేజీ నీరు కలుస్తున్నందున డైవర్షన్ చానళ్ల ద్వారా మురుగు నీటిని డ్రైనేజీలలోకి దారి మళ్లించాలన్నారు.దుర్గం చెరువు వాకింగ్ ట్రాక్‌పైకి డ్రైనేజీ నీరు చేరి వాకర్లకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నందున తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. జలమండలి అధికారులు ఎప్పటికపుడు క్షేత్రస్థాయిలో తరచూ లీకవుతున్న డ్రైనేజీలకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని,సమస్య పునరావృతం కాకుండా చూడాలన్నారు.పటాన్ చెరు ఆర్‌సీపూర్,యూసుఫ్‌గూడ సర్కిళ్ల పరిధిలో చెరువుల సుందరీకరణ,జంక్షన్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జడ్‌సీ సూచించారు.పాదచారుల సౌకర్యం కోసం నిర్మించిన ఫుట్ పాత్‌లపై నెలకొన్న ఆక్రమణలను జీహెచ్ఎంసీ పోలీసు ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో తొలగించాలని,వాటిని పునరుద్ధరించాలన్నారు.పలు విభాగాల అధికారులు పూర్తిస్థాయి సమన్వయంతో పని చేసి క్షేత్రస్థాయి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రధానంగా ట్రాఫిక్ సమస్యల్లేకుండా చూడాలన్నారు.సమన్వయ సమావేశంలోని అంశాలపై తగు పురోగతిని నిర్ణీత గడువులోగా చూపించాలని, తరచూ సమీక్షల ద్వారా మరింత మెరుగైన పరిస్థితుల కల్పనకు కృషి చేయాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేసారు.ఈ సమావేశంలో పలు విభాగాల అధికారులు జీహెచ్ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# " కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ దిష్టిబొమ్మ దహనం"

**అడ్డగూడూరు: అక్టోబర్ 24( వార్త ప్రభ)** అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నల్లగొండలో జరిగిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే గాదరి అనుచిత వాక్యాలు చేశారు. దీనిపై నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కిషోర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం అడ్డగూడూరు పోలీస్ స్టేషన్లో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా రాజీనామా చేసిన ఉద్యమ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అలాంటి నాయకుని పై అనుచిత వాక్యాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తక్షణమే సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి వెంకట్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేకల పవన్, బాలెంల మహేందర్, బండ నరేందర్, పనికెర సూర్య కుమార్, బాలెంల జీవన్, పోలేపాక ఉపేందర్, ఉడుగు మల్లేష్, పెరుమండ్ల నిఖిల్, గూడపు ప్రవీణ్, బోడ సన్ని తదితరులు పాల్గొన్నారు



# వార్తా ప్రభ హైదరాబాద్

# గోదావరిఖనిలో ఉచిత దంత వైద్య శిబిరం!!

- ఉచితంగా మందులు, పేస్టులు, మౌత్ వాష్ పంపిణీ
- డాక్టర్ ఈ.శ్రీకాంత్

**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని 29వ డివిజనులో, 25వ తేదీ శుక్రవారం స్థానిక కార్పొరేటర్ మహంకాళి స్వామి ఆధ్వర్యంలో, శ్రీకాంత్ డెంటల్ సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వివరాలను వెల్లడించారు డాక్టర్ ఈ.శ్రీకాంత్. ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్యఅతిథి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో చికిత్సతో పాటుగా ఉచితంగా మందులు, పేస్టులు, మౌత్ వాషులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సదా అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ కాంగ్రెస్ లీడర్, కార్పొరేటర్ మహంకాళి స్వామి ప్రజలను విజ్ఞప్తి చేశారు.

# కన్నీటి కష్టాల ఓదార్పైన "మనాలి"!!

- మృత కుటుంబానికి పరామర్శ, భరోసా
- ఏకుటుంబానికి ఆపద వచ్చిన ఎమ్మెల్యే అక్కున చేర్చుకుంటాడు
- కాంగ్రెస్ మహిళా నేత మనాలి రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ రామగుండం: అక్టోబర్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**కన్నీటి కష్టాల ఓదార్పైనారు "మనాలి". రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలం మద్దిర్యాల గ్రామానికి చెందిన మాధాటి శంకర్ ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తన సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ ని కుటుంబ పరామర్శకి పంపించారు. ఈ సందర్భంగా మనాలి మృతునికి నివాళులు అర్పించి ఆ కుటుంబానికి పరామర్శ, భరోసాను అందించారు. నియోజకవర్గంలోని ఏ కుటుంబానికి ఆపద వచ్చిన ఎమ్మెల్యే అక్కున చేర్చుకుంటాడు అని బాధిత కుటుంబానికి మనాలి భరోసాను అందించారు.

# యువత చేతిలోనే సింగరేణి ఉజ్వల భవిష్యత్!!

- నేటి "మెకానికల్ లైఫ్"లో సేఫ్టీతో కూడిన నైపుణ్యం అవసరం
- ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**యువత చేతిలోనే సింగరేణి ఉజ్వల భవిష్యత్ దాగి ఉన్నదని అన్నారు సింగరేణి రామగుండం రీజియన్ వన్ జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్. ఈ మేరకు గురువారం జీఎం కార్యాలయంలో డిపెండెంట్ ( కారుణ్య ) ఉద్యోగాలు పొందిన 18 మంది ఉద్యోగులకు నియామక ఉత్తర్వులను అందజేశారు జిఎం. 18 మందిలో 11మంది మేల్ , 7గురు ఫిమేల్ ఉద్యోగం పొందినట్లు తెలిపారు జిఎం. నేటి "మెకానికల్ లైఫ్"లో సేఫ్టీతో కూడిన నైపుణ్యం అవసరం ఉందని కొత్తగా ఆఫర్ లెటర్ స్వీకరించిన ఉద్యోగులకు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జిఎం రాం మోహన్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రావణ్ కుమార్, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎంపికపై హర్షం

**వ్యవసాయ మార్కెట్ నూతన అధ్యక్షుడు హనుమండ్ల తిరుపతిరెడ్డి**



**తొర్రూర్ అక్టోబర్ 24(వార్తా ప్రభ)** స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన హనుమాండ్ల తిరుపతి రెడ్డి డైరెక్టర్లుగా కందాడి అచ్చి రెడ్డి, కంచర్ల వెంకట చారి, రేణుకుంట్ల విశ్వప్రసాద్, సామ రామ్మూర్తి, ఎంపిక చేయడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ శుభ సందర్భంగా తొర్రూరు క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝూన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన కమిటీ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవిని బాధ్యతగా స్వీకరించి రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేసే ప్రజల మన్ననలు పొందాలని ఆమె సూచించారు. నూతన వ్యవసాయం మార్కెట్ చైర్మన్ గా ఎంపికైన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకంతో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ బాధ్యతలను అప్పగించినందుకు ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి మంచి పేరు ప్రతిష్ఠలు తెచ్చే విధంగా బాధ్యతయుతంగా పనిచేసే ప్రజల మన్ననలు పొందుతామని వారు తెలిపారు. అదేవిధంగా ఈ ప్రాంత ప్రజలకు,రైతులకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి, ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తామని చెప్పారు.

# ఎడిటోరియల్

## జగన్ వర్సెస్ షర్మిళ... వైసీపీ పప్పులో కాలు వేసిందా?

వైఎస్ కుటుంబంలో ఆస్తుల వివాదాలు ఇప్పుడు కోర్టుమెట్లెక్కాయి. మాజీ ముఖ్యమంత్రి జగన్ - వైఎస్ షర్మిళ మధ్య ఆస్తుల పంచాయతీ కోర్టుకు చేరింది. ఈ సమయంలో ఇద్దరి మధ్యా లేఖల యుద్ధం జరుగుతుంది. ఆ లేఖలు మరో వైపు నుంచి వైరల్ అవుతోన్న పరిస్థితి నెలకొంది! ఆ సంగతి అలా ఉంటే... ఈ వ్యవహారంలో వైసీపీ ఇస్తోన్న వివరణ జగన్ కు ఇబ్బందులు తెచ్చిపెట్టేలా ఉందా అనే చర్చకు తెరలేపింది.అవును... ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు అన్నా చెల్లెల్ల మధ్య నెలకొన్న ఆస్తి తగాదాల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఇది పూర్తిగా వారి వ్యక్తిగత, కుటుంబ వ్యవహారం అని ఎవరైనా భావించినప్పటికీ... ఈ విషయంలో అన్న.. మాజీ సీఎం, చెల్లెలు.. పీసీసీ చీఫ్ కావడంతో ప్రజల్లో ఇది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సమయంలో... ఈ వ్యవహారంపై వైసీపీ ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చే ప్రయత్నం చేసింది.ఇందులో భాగంగా... "వారసత్వపు ఆస్తులు కానప్పటికీ.. స్వార్జితం అయినప్పటికీ.. తన చెల్లెలి మీద ఉన్న ప్రేమాభిమానాలతో ఇస్తానని కమిట్మెంట్ చూపించి ఎంవోయూ రాసిచ్చారు జగన్.. ఇదే సమయంలో.. కేసులు తేలిన తర్వాత ఆస్తులు అప్పగిస్తారు.. కానీ.. ఈ లోపే చట్టవిరుద్ధంగా సరస్వతీ పవర్ లో జగన్ ఇచ్చిన గిఫ్ట్ డీడ్ ను ఆధారంగా చేసుకుని విజయమ్మ దగ్గర నుంచి షేర్లను బదిలీ చేయించుకున్నారు"."ఈ వ్యవహారం లీగల్ గా జగన్ కి ఇబ్బందులు తెచ్చే విషయమని న్యాయవాదులు చెప్పాడంతో.. గత్యంతర లేని పరిస్థితుల్లో లీగల్ స్టెప్ తీసుకున్నారు" అని వైసీపీ వెల్లడించింది. అసలు చెల్లెలిపై ప్రేమ చూపకూడదని అనుకుంటే.. జగన్ ఎంవోయూ రాసిచ్చేవారే కాదు కదా? అనేది వైసీపీ వేస్తోన్న ఎదురు ప్రశ్న!దీనికి అనుబంధంగా... సరస్వతి పవర్ విషయంలో లీగల్ సమస్యలు కాబట్టి.. 2021లో జగన్ గిఫ్ట్ డీడ్ కు పరిమితం అయ్యారు. అసలు లీగల్ గా అవకాశం ఉండి ఉంటే.. ఆరోజే షేర్లలో బదిలీ చేసేవారు కాదా?.. అని ప్రశ్నించింది. కానీ, షేర్ల బదిలీ చట్టవిరుద్ధమని తెలిసి కూడా బదిలీ చేశారంటే.. ఇది జగన్ ను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేయడం కాదా? ఇది ఆయన బెయిల్ రద్దుకు అనుకూలమైన పరిస్థితులు సృష్టించడమే కదా? అనేది వైసీపీ వేస్తోన్న మరో కీలక ప్రశ్న.చెల్లెలిపై అభిమానంతో మంచి చేయబోయి తాను ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి జగన్ ది.. ఇంతటి పరిస్థితుల్లో పదేళ్లలో రూ.200 కోట్లు జగన్ తన చెల్లికి ఇచ్చారు.. అని వైసీపీ ఎక్స్ వేదికగా రాసుకొచ్చింది.అయితే... ఇలా పూర్తిగా వ్యక్తిగతమైన ఈ వ్యవహారాన్ని తెరపైకి తేవడం.. జగన్ బెయిల్ రద్దుకు జరుగుతున్న ప్రయత్నాల్లో ఇదొక భాగం అంటూ స్పందించడం.. దీనికితోడు రూ.200 కోట్లు తన చెల్లికి జగన్ ఇచ్చారని చెప్పడం వంటి విషయాలు తెరపైకి రావడం అంటే అది వైసీపీ సెల్ఫ్ గోల్ వంటిదా అనే సందేహాన్ని వ్యక్తపరుస్తున్నారు జగన్ అభిమానులు. ఈ సందర్భంగా... తనను బెదిరిస్తున్నారని షర్మిళ లేఖ తీసుకుని కోర్టుకు వెళ్తే మరో కొత్త సమస్య వచ్చే ఇబ్బంది లేదంటారా? అనేది జగన్ ఫ్యాన్స్ వేస్తోన్న మరో ప్రశ్న. ఈ విషయంలో పూర్తిగా అన్ని రకాలుగా ఆలోచించకుండా అత్యుత్సాహంతో స్పందిస్తే.. జగన్ కు సరికొత్త సమస్యలు తెచ్చిపెట్టినట్లవుతుందనే విషయం మరిచిపోకూడదని ఆయన అభిమానులు అంటున్నారు.

## పామూరు పంచాయతీ కార్యదర్శి అరవింద మేడం ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుపాటి



**పామూరు అక్టోబర్ 24 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మేజర్ పంచాయితీ కార్యదర్శి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గంగిరెడ్డి అరవింద మేడంను గురువారం ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పంచాయితీ పరిధిలోని పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పంచాయతీ పరిధిలో కుక్కల బెడద విపరీతంగా పెరిగిందని వాటిని పారద్రోలే చర్యలు చేపట్టాలని అరవింద మేడం కు వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్, ఆవుల నారాయణ, ఇండ్ల నరసింహారావు, పుష్పాల రామ్మూర్తి, షేక్ చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వీరగాథల పోటీలు




**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష మరియు జిల్లా విద్యాశాఖ వారి ఆదేశముల తో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కాచవరం లో విద్యార్థుల్లో దేశభక్తి, స్వాతంత్ర సమరయోధుల,వీరుల యొక్క చరిత్రలను స్మరించుకుంటూ వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని మంచి పౌరులుగా ఎదుగుటకు స్ఫూర్తినిస్తాయి. దేశభక్తుల వీరగాథల వేషాధారణలో విద్యార్థుల ప్రదర్శన పాత్రలకు జీవం పోశాయి.3 నుండి 5 తరగతుల విద్యార్థులకు పద్యాలు,6,7,8 తరగతులకు కథ, 9 10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచనం నిర్వహించారు. అన్ని పాఠశాలలో ఈ పోటీలో నిర్వహించాలని జిల్లా మరియు మండల విద్యాశాఖ అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ మల్లేశ్వరి, ఉపాధ్యాయులు భవాని ఉర్దూ ఉపాధ్యాయుడు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా, ప్రభు జి పాల్గొన్నారు.

## ప్రపంచ మధుమేహ నిరోధక మాసం సందర్భంగా…..
## "ఎస్ .హెచ్ .ఓ లో మధుమేహంపై కరపత్రం ఆవిష్కరణ"

**గుంటూరు టౌన్ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలో రోజురోజుకి పెరిగిపోతున్న మధుమేహ బాధితుల నియంత్రణ,నిరోధం లక్ష్యంగా ప్రతి సంవత్సరం నవంబర్ నెలను ప్రపంచ మధుమేహ నిరోధక మాసంగా జరుపుకోవడం జరుగుతుందని ,ఈ సందర్భంగా సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ,మధుమేహం బాధితుల కోసం ,ప్రజలు మధుమేహం బారిన పడకుండా నియంత్రించేందుకు పలు విభాగాలలో ఉచిత వైద్య శిబిరాలు ,శాస్త్రీయ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు డాక్టర్ టి .సేవ కుమార్ తెలిపారు. గుంటూరు లో గురువారం ఉదయం స్థానిక 2/1 బ్రాడీపేట లోని ఎస్ .హెచ్ .ఓ సమావేశ మందిరంలో "మధుమేహం - లక్షణాలు- నిర్ధారణ- చికిత్స విధానాలు- నిరోధక చర్యల "పై ఎస్. హెచ్. ఓ ప్రచురించిన కరపత్రాన్ని ఆవిష్కరించి డాక్టర్ టి.సేవకుమార్ ప్రసంగించారు. కార్యక్రమానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ,మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి .ధనుంజయ రెడ్డి సారథ్యం వహించారు. డాక్టర్ సేవ కుమార్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ మన దేశంలో ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలలో మధుమేహం చాప క్రింద నీరులా వేగంగా వ్యాప్తి చెందుతోంది అన్నారు. ప్రజలు మధుమేహం నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం అత్యవసరమై ఉన్నదన్నారు. అందులో భాగంగానే తమ సంస్థలు నవంబర్ మాసం అంతా మధుమేహంపై పలు ప్రత్యేక ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. సమావేశంలో పాల్గొన్నటి. ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ వేగంగా వ్యాప్తి చెందుతున్న మధుమేహం వల్ల దేశం రాష్ట్రాలే కాక ప్రతి కుటుంబం



ఆర్థికంగా ఆరోగ్యపరంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు .ప్రజలు ఆరోగ్యం పై దృష్టి సారించి మధుమేహం నిరోధంకు తక్షణ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి.నిర్మల రాణి, నేస్తం వ్యవస్థాపకులు, జలీల్ అహ్మద్, యోగా శిక్షకులు కే. వెంకట నాగేంద్రప్రసాద్, కే. రమణ, ఎన్ రాఘవేంద్ర, ఎస్.హెచ్. ఓ సిబ్బంది ,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు .మధుమేహంపై శాస్త్రీయ అవగాహన సభలు, సమావేశాలు ఏర్పాటు చేయదలచుకున్న స్వచ్ఛంద సంస్థలు ,వాణిజ్య సంస్థలు, కళాశాలల ప్రతినిధులు డాక్టర్ టి. సేవకుమార్,మొబైల్ నెంబర్ 9848391212లో సంప్రదించవచ్చునన్నారు. తమ సంస్థలు నవంబర్ నెలలోని4 ఆదివారాలతో పాటు నవంబర్ 14వ తేదీతో కలిపి మొత్తం ఐదు ప్రజా చైతన్య కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు ,అత్యంత రాయితీతో డయాబెటిక్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు .

## దళితుల పేరెత్తే అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదు...

- **తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ దళితరత్న పరిశపోగు రాజేష్.**

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దళిత ద్రోహి జగన్ దళితుల మహిళల పేరైతే అర్హత లేదని దళిత రత్న పరి శపోగు రాజేష్ అన్నారు. గడచిన ఐదేళ్లలో దళితులపై దాడులు హత్యలు, అత్యాచారాలు, దౌర్జన్యాలు, మితిమీరాయని ఉదాహరణకు... పులివెందులలో దళిత మహిళ నాగమ్మను పదిమంది రేప్ చేసిన సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.. రేపల్లె రైల్వే స్టేషన్లో మహిళను మానభంగం,, డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగినందుకు అతని పిచ్చి వాడిని చేసి చంపింది .మీరు కదా ,,మీ ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసినప్పుడు మీరేమైనా చర్యలు తీసుకున్నారా,, దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య మీరు మర్చిపోయారేమో మా దళిత సమాజం మరిచిపోదని కనీసం ఆ ఐదు సంవత్సరాలలో దళిత హోమంత్రులుగా మేకతోటి సుచరిత,, తానేటి వనిత,, ఏనాడైనా రెస్పాండ్ అయ్యారా ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దళిత సోదరీమణి వంగలపూడి అనిత ని హోం మంత్రిగా నియమించి ఎక్కడ ఏ అన్యాయం జరిగిన తనదైన శైలిలో బాధితులకు అండగా ఉంటూ దోషులను 24 గంటల్లో అరెస్టు చేయించి దోషులకు కఠిన శిక్షలు పడే విధంగా నిర్ణయం తీసుకుంటున్నారని రాజేష్ గుర్తు చేశారు.



## త్వరలో స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

- **విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**
- **గురునానక్ కాలనీలో గురుద్వార్ రోడ్డు శంకుస్థాపన**
- **రాష్ట్రంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి, సంక్షేమం**





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత ప్రభుత్వం విజయవాడ కాలనీల్లోని రోడ్లను పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆధ్వర్యంలో విజయవాడ లో స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ సమస్యకి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. తూర్పు నియోజకవర్గం 4వ డివిజన్ గురునానక్ కాలనీలోని గురుద్వార్ రోడ్డు నిర్మాణానికి గురువారం ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం ఎంపీ కేశినేని శివ నాథ్ గురుద్వార్ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివ నాథ్ మాట్లాడుతూ గురునానక్ కాలనీ వాసుల చిరకాల కల అయిన గురుద్వార్ రోడ్డుకి శంకుస్థాపన చేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో 4వ డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు వివంసి కమిషనర్ ధ్యాన చంద్ర తో మాట్లాడి ఈ రోడ్డు నిర్మాణానికి 40 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు.2014-19 సమయంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు గారి ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గంలో పలు డబల్ రోడ్లు పడ్డాయన్నారు . అదేవిధంగా ఎమ్మెల్యే గద్దె, కార్పొరేటర్ జాస్తితో కలిసి తూర్పు నియోజకవర్గంలోని డ్రైనేజీ రోడ్ల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వంలో స్ట్రాంగ్ వాటర్ పనులు ఏమీ జరగలేదన్నారు. ఇటీవల మంత్రి నారాయణ కు స్ట్రాంగ్ వాటర్ సమస్య గురించి వివరించగా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే విధంగా కృషి చేద్దామని .. త్వరలో ఎల్.అండ్ టి కంపెనీ రాబోతుందని చెప్పినట్లు తెలిపారు..అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ పనులు నిలిపివేయటం వల్ల చిన్న వర్షం పడిన రోడ్లన్నీ చెరువుల తలపిస్తున్నాయన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం పనులన్నీ పరుగులు పెడుతున్నాయనీ తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో విజయవాడ నగరం ఉన్నతమైన నగరం గా తీర్చి దిద్దుతామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జిల్లా పార్టీ వైస్ ప్రెసిడెంట్ చలసానిరమణ , గురునానక్ కాలనీ ప్రెసిడెంట్ హరి మహేందర్ సింగ్ సహాని , గురుద్వార్ సింగ్ సభ ప్రెసిడెంట్ కమల్జిత్ సింగ్ , రాజామణి కిర్ పాల్ మోని ,హనీ , కాంట్రాక్టర్ రాధాకృష్ణ ,మన్మోహన్ సింగ్ ,కుల్దీప్ గౌర్ ,అరవిందర్ సింగ్ పింకీలతోపాటు స్థానిక ఇండియా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాల నిర్వాహకుల దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దీపావళి సందర్భంగా నగరంలో బాణ సంచల దుకాణాలు ఏర్పాటు చేసేందుకు లైసెన్స్ కలిగిన వ్యాపారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర గురువారం ఉదయం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈనెల 29వ తేదీ నుండి 31వ తేదీ వరకు మూడు రోజులు దీపావళి పండుగ సందర్భంగా లేబర్ కాలనీలో స్టేడియం కొరకు కేటాయించిన స్థలము నందు మరియు మాకినేని బసవ పున్నయ్య మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం, సింగ్ నగర్ నందు గల స్థలముల లో బానసంచ విక్రయ స్టాల్స్ ఏర్పాటు చేసుకొనుటకు విక్రయదారులు దరఖాస్తు చేసుకోగలరని అన్నారు. బాణసంచా విక్రయ స్టాల్స్ ఏర్పాటు చేసుకొనుటకు ఈనెల 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆఫీస్ పని చేయు దినములలో దరఖాస్తులు పొంది, దాఖలు చేసుకో గలరని అన్నారు. అక్టోబర్ 28, 2024న మధ్యాహ్నం 3 గంటలకు దరఖాస్తుల సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా స్టాల్స్ కేటాయించబడినని తెలిపారు.

## శివయ్య ఆశీస్సులతో అందరూ బాగుండాలి

- **ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**
- **మూలపాడు శివాలయం వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు**



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):-** మండల పరిధిలోని మూలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి సమేత విరూపక్షేశ్వర స్వామి వారి దేవాలయ (శివాలయం) ప్రథమ వార్షికోత్సవం గురువారం నాడు భయభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే వసంతకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి సాంప్రదాయ బద్దంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత ఆ శివయ్య ఆశీస్సులతో అందరూ బాగుండాలని ప్రార్థించిన తెలిపారు. భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు, హోమాలు నిర్వహించారు. అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఆలయ సభ్యులు.

## రాష్ట్రంలోని ఆలయాల ట్రస్ట్ బోర్డ్ లలో నాయి బ్రాహ్మణ నియామకం పట్ల హర్షం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలోని అన్ని దేవాలయాల ట్రస్ట్ బోర్డులలో నాయి బ్రాహ్మణ కూడా సభ్యులుగా నియమించనున్నట్టు క్యాబినెట్ సమావేశాలు నిర్ణయించడం పట్ల ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం గురువారం ఒక ప్రకటనలో వర్షం వ్యక్తం చేసింది . ఇప్పటివరకు నాయి బ్రాహ్మణులు ఉపయోగించుకోవటం మినహా వారిని గుర్తించిన ఘనత ఏ రాజకీయ పార్టీల నాయకులకు లేదని తెలుగుదేశం పార్టీకే ఆ ఘనత చెందుతుందని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య ఆ ప్రకటనలో వ్యాఖ్యానించారు . అధికారంలోకి వచ్చి వంద రోజులు కూడా గడవకుండానే కేశఖండన శాల లో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు కనీసం టికెట్ 40 రూపాయలకు పెంచడం , నెలకు కనీసం 20 వేల రూపాయలు అందే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా బీసీల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉన్న అభిమానం తెలుస్తోందని ఆయన తెదేపా ప్రభుత్వం నిర్ణయం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

## "విద్యార్థులు అన్ని విషయాలను నేర్చుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరు కోవాలి."

**"జిల్లా లయన్స్ క్లబ్ రీజనల్ ఛైర్మన్ ఏ.శరాబందిరావు"**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన అన్ని విషయాలను నేర్చుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని జిల్లా లయన్స్ క్లబ్ రీజనల్ ఛైర్మన్ ఏ. శరాబందిరావు అన్నారు. గురువారం ఉదయం 59 వ డివిజన్ ఎం. కే. బేగ్ మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ ఉర్దూ మీడియం విద్యార్థినులకు స్కాఫ్స్ (మక్న)లను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కాఫ్స్ దాత ఎం. ఎస్. ఇమామ్ బాషా అధ్యక్షత వహిస్తూ ఈ పాఠశాల లో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా టీచర్లు శ్రమ కోర్చి విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారని చెప్పారు. క్లబ్ ప్రెసిడెంట్ పి.వి. హనుమంతరావు మాట్లాడుతూ జూలై నుండి ఇప్పటి వరకు 32 సేవా కార్యక్రమాలు చేసామని, మున్ముందు ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని పేర్కొన్నారు. క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ టి. వెంకట నారాయణ బుడమేరు వరదల సమయంలో అనేక మందికి సహాయ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. కార్యక్రమం లో కూచిపూడి నృత్యం చేసిన ఇద్దరు విద్యార్థినులకు చెరొక రెండు వందల రూపాయలు క్లబ్ డైరెక్టర్ ఏ.బాలాజీ బహుమతిగా అందజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జి. నాగరాజు, కోశాధికారి సి.రూప్ నాథ్, జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ షేక్ అబ్దుల్ రషీద్, క్లబ్ డైరెక్టర్ జి. శ్రీనివాసరావు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ సంధ్యా రాణి,ఉర్దూ టీచర్ పి. హమీదా బేగం,పి. పూర్ణ చంద్ర రావు, షేక్ సైదా సాహెబ్, సయ్యద్ జాన్ సైదా ,స్వాతి, పావని, హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఏ.పి.పి.ఎస్.సి. ఛైర్మన్ శ్రీమతి అనురాధ ఐ.పి.ఎస్. (రిటైర్డ్)ని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీమతి అనురాధ ఐ.పి.ఎస్ (రిటైర్డ్ ) గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏ.పి.పి.ఎస్.సి చైర్మన్ గా నియమించడం జరిగింది. ఈ నేపథ్యంలో శ్రీమతి అనురాధ ఐ.పి.ఎస్ (రిటైర్డ్ ) గురువారం సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్. ఓ. డి బిల్డింగ్ లోని వారి కర్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ క్రమంలో ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు నూతన ఏ.పి.పి.ఎస్.సి చైర్మన్ శ్రీమతి అనురాధ ఐ.పి.ఎస్ (రిటైర్డ్ )ని వారి కర్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి అభినందించారు.

## నేటి నుంచి ఇబ్రహీంపట్నంలో మెప్మా అర్బన్ మార్కెట్

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి):-** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఈ నెల 25, 26 తేదీల్లో ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో మెప్మా అర్బన్ మార్కెట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు సిటీ మిషన్ మేనేజర్ పి.శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ సంఘాల సభ్యులు స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించనున్నట్లు చెప్పారు. అర్బన్ మార్కెట్ ను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రారంభిస్తారని వివరించారు.

# ప్రజా సంక్షేమమే.. రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం..!

- జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వసభ్య సమావేశం
- వైఎస్ఆర్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ తోపాటు అన్నమయ్య జిల్లా డిఆర్వో సత్యనారాయణ హాజరు





**(సి.రాజా రెడ్డి) కడప, అక్టోబర్ 24** : ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసమే.. అంకిత భావంతో పనిచేస్తోందని జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద పేర్కొన్నారు.బుధవారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి.. వైఎస్ఆర్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ తోపాటు ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, పి. రామసుబ్బా రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, కమలాపురం, ప్రొద్దుటూరు, రాజంపేట ఎమ్మెల్యేలు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, వరద రాజుల రెడ్డి, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా డిఆర్వో సత్యనారాయణ, జెడ్పి డిప్యూటీ సీఈవో మైథిలీ, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.వైఎస్ఆర్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా మంచి చేసేందుకే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రతి స్థానిక సమస్యను తీర్చడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పారదర్శకంగా ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల పెండింగ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతోందన్నారు. గతంలో చేపట్టి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పనులను కుడా ప్రణాళిక ప్రకారం పూర్తిచేసేలా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను జిల్లా యంత్రాంగం పరిధిలో లేనివాటిని.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలని... పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలన్న లక్ష్యంతో ముందుకు తీసుకెళుతున్నామన్నారు.ఈ సమావేశంలో తొలుత జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా, రూపొందించడానికి జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాంగం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమిష్టి కృషితో ముందుకెళతామన్నారు. అంతేకాకుండా.. అన్నమయ్య జిల్లాలో.. శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాల అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, కార్యదీక్షతో, చిత్త శుద్ధితో పనిచేయాలని ఆమె కోరారు.అంతకుముందు అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించగా.. పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు సమాధానాలిచ్చారు...1. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా అందిస్తున్న విత్తనాలు.. బయటి మార్కెట్లో కన్నా.. అధిక రేట్లు ఉన్నాయని.. దీంతో రైతులకు ఆర్థికంగా భారం అవుతోందని.. రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పలువురు సభ్యులు సభా పూర్వకంగా తెలిపారు. 2. వీరపునాయునిపల్లె మండలంలో కేవలం ఇద్దరు, ముగ్గురు మంది వీఆర్వో లు మాత్రమే ఉన్నారని.. ఈ కారణంగా మండలంలో రెవెన్యూశాఖలో సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదని... విఆర్వోలను నియమించాలని కోరారు.3. గంగిరెడ్డిపల్లెను సపరేటు రెవెన్యూ విలేజ్ గా మార్చాలని, వెబ్ ల్యాండ్ లో ఆ గ్రామమే చూపించడం లేదని, పరిశీలించాలని సభ్యులు కోరారు4. ఉమ్మడి కడప జిల్లాల్లోని గ్రామాల్లో ప్రజలు విష జ్వరాల బారిన పడి అవస్థలు పడుతున్నారని.. నియంత్రించాలని కోరారు. అంతేకాకుండా కమలాపురం సి.హెచ్.సి. లో గైనకాలజిస్ట్ పోస్టు ఖాళీగా ఉందని.. వెంటనే నియామకం చేపట్టి గైనకాలజీ వైద్యసేవలు అందించాలని కోరారు. 5. పోరుమామిళ్ల. సి.హెచ్.సి.లో వైద్య సిబ్బంది కొరత వుందని.. ఉన్న కొద్దిపాటి సిబ్బంది కూడా సమయపాలన.పాటించడం లేదని.. ఆసుపత్రిని విజిట్ చేసి వైద్యసేవలు పునరుద్ధరించాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. 6. పిహెచ్ సిలలో 24 గంటలు వైద్యులు లేదా స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. పేదలకు అనువుగా.. ప్రభుత్వ వైద్య శాలల్లోనే సుఖ ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.7. ప్రభుత్వం పశువుల దానా రేటును అధికంగా పెంచడంతో... పాడి రైతులకు పశుపోషణ భారంగా మారి.. ఆర్థికంగా కుదేలవుతున్నారని.. తెలిపారు. ఒక్క చక్రాయపేట మండలంలోనే.. అధిక సంఖ్యలో ఉన్న పాడి పరిశ్రమను గట్టెక్కించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.8. జిల్లాలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని... వెంటనే ఫిల్ చేసి ఈ విద్య సంవత్సరానికి 1వ తరగతిలో 100% ఉత్తీర్ణత ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. 9. మైలవరం మండలంలో.. అస్తవ్యస్తంగా నిర్మించిన దాల్మియా సిమెంట్ కర్మాగారం.. కారణంగా సమీపంలోని.ఓ ఎస్సి కాలనీ పూర్తిగా వరద ముంపునకు గురవుతోందని, వ్యవసాయ భూములు కూడా.వరద పాలవు.. ఈ విషయమై లోకయుక్తకు కూడా ఫిర్యాదు చేశామని.. త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని కోరారు.10. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వ బిల్డింగులు లేని అంగన్వాడీ కేంద్రాలను గుర్తించి.. జాబితా తయారీ చేయించాలని చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. 11. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వర్షపునీరు. ప్రవాహాన్ని సక్రమంగా నిర్వహించేందుకు.. ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టాలని, ఆక్రమణలను నియంత్రించాలని పలువురు సభ్యులు0 సభాముఖంగా తెలియజేసారు.12. ప్రొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామంలో ఒక్క చేనేత కార్మికుడు.లేకపోయినా.. 50 మంది పైగా చేనేత పెన్షన్లను అందుకుంటున్నారని.. దీనిపై విచారణ జరిపించాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు.ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

## ప్రపంచ పోలియో దినోత్సవం - అవగాహన ర్యాలీ





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24, (వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(అటానమస్)లోని రోటరాక్ట్ క్లబ్, హాబీస్ క్లబ్, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో కన్వీనర్లుడాక్టర్ పి నరేష్, డాక్టర్ ఏ రమాదేవి, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ కుమార్ ల పర్యవేక్షణలో విద్యార్థులు ప్రపంచపోలియో దినోత్సవం సందర్భంగా గురువారం ప్లకార్డులతో, పోలియో నిర్మూలన ప్రతిబింబించేలా టీషర్టులను ధరించి, పోలియో నిర్మూలన నినాదాలతో కళాశాల పరిసర ప్రాంతాలలో బహిరంగ ర్యాలీనిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. పతాంజలి శాస్త్రి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పోలియో నిర్మూలన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పిల్లలందరికీ పోలియో టీకాలు వేయించాలనితెలియజేస్తూ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ అర్పిత్, వైస్.ప్రెసిడెంట్ అచ్యుత మరియు క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేసేవరకూ పోరాటం చేస్తాం

- సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు వెల్లడి




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బుడమేరు వరద వచ్చి 54 రోజులు గడిచినా నేటికీ వరద బాధితులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సహాయం అందలేదని, వారికి న్యాయం చేసేవరకూ వారి తరపున పోరాటం చేస్తామని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు వెల్లడించారు. సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో కొత్తపేటలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్లో గురువారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ వరదలు వచ్చి 54 రోజులు అయినా నేటికీ 40 శాతం మందికి పైగా వరద బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందలేదన్నారు. ఇంటి సామాగ్రి సర్వస్వం కోల్పోయినా వారికి న్యాయం చేయకపోవటం ఏమిటని సత్యబాబు ప్రశ్నించారు. వరద సహాయం అందని వారు కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశిస్తే చాలామంది వరద బాధితులు దరఖాస్తు చేసుకుంటే వాటిని బుట్టదాఖలు చేశారని మండిపడ్డారు. కార్యాలయాల చుట్టూ తిప్పుతూ సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఎన్నిసార్లు దరఖాస్తులు పెట్టాలని అధికారులను నిలదీశారు. విచారణ జరపకుండా కాలయాపన చేయటం ఏమిటని ప్రశ్నించారు. వరద బాధితుల సహాయం విషయంలో ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోయిందన్నారు. ప్రతి ఒక్క బాధితుడికి సహాయం అందిస్తామన్న ప్రభుత్వ హామీ అమలుకు నోచుకోవటం లేదన్నారు. వేలాదిమంది సహాయం అందక, పలుసార్లు దరఖాస్తులు పెట్టుకున్నా కనీసం విచారణ చేయకపోవడం బాధాకరమన్నారు. బాధితులను ప్రభుత్వం, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు దొంగల్లాగా చూడటం శోచనీయమన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్యుమరేషన్ చేయాలని, గ్రామసభలు వార్డుల్లో నిర్వహించి పారదర్శకంగా విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పశ్చిమంలో వరద సహాయం అందని వారి వివరాలు సేకరించిన పత్రాలను చూపించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ సిపిఎం నాయకత్వంలో ఈనెల 25వ తేదీ భవానీపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టామని, వరద బాధితులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సత్యబాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, పశ్చిమ సిటీ సభ్యులు కె. సూరిబాబు పాల్గొన్నారు.

## అమరావతి రైల్వే లైన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదంతో హర్షం

ప్రధాని, సీఎం, డీసీఎం, కేంద్ర రైల్వే మంత్రికి నూతులపాటి కృతజ్ఞతలు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి):-** అమరావతి రైల్వే లైన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్ర వేయడం పట్ల బీజేపీ మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు కొత్త రైల్వే లైన్ కు ఆమోదం లభించిందన్నారు. రూ.2,245 కోట్లతో 57 కిలోమీటర్ల మేర ఈ రైల్వే లైన్ నిర్మాణం, కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల మేర రైల్వే వంతెన నిర్మాణం జరగబోతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## అధికార దాహానికి అధికారులు బలి

- మండల టిడిపి అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు



**పొదలకూరు అక్టోబర్ 24 (వార్తాప్రభ)** మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించిన నాయకులుఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మేము మొదటి నుంచి అధికారులను హెచ్చరిస్తూనే ఉన్నాము. రాజకీయ నాయకుల వత్తిళ్లకు తలొగ్గి అక్రమాలకు పాల్పడవద్దని కానీ అధికారులు ఆనాటి మంత్రి కాకాణి ఒత్తిళ్లకు తలొగ్గి ఈనాడు సస్పెండ్ అయ్యారు. మండలంలో పలు గ్రామాలలో మంత్రి ఆదేశాలతో వారి అనుచరులకు దొంగ పట్టాలు సృష్టించి పంచాలని చూశారు వాటి మీద మేము కలెక్టర్ కి ఫిర్యాదు చేయడంతో వారు స్పందించి ఎనిమిది మంది తహసీల్దారును ఎన్ని బృందాలుగా మండలంలోని వాళ్ల గ్రామాలలో ఎంక్వయిరీ చేయగా అది నిజమేనని జేసి నిర్ధారించడంతో నిన్న అప్పటి తహసిల్దార్ ప్రస్తుతం అనంతసాగరం మండలంలో పనిచేస్తున్న వీర వసంతరావును సస్పెండ్ చేయడం జరిగింది. అలాగే అంత ముందు తహసిల్దార్ గా పనిచేసిన స్వాతి, ప్రసాద్ ఎస్ఐలుగా పనిచేసిన రహీం రెడ్డి, కరిముల్లాలు మంత్రి కాకాని అక్రమాలకు భలి అయినారు నిన్న11 గంటలకు కలెక్టర్ ఉత్తర్వులు రాగానే మాజీ మంత్రి సోషల్ మీడియాలో మా నాయకుడు సోమిరెడ్డి పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు గత 15 సంవత్సరాల నుంచి నీ హయాంలో ఎంత అవినీతి జరిగిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు ప్రస్తుతం మా గవర్నమెంట్ వచ్చినాక పొదలకూరులో మూడో నాలుగో లేఔట్లు నిర్మిస్తుంటే వాటన్నిటికీ గవర్నమెంట్ నామ్స్ ప్రకారం అన్ని అనుమతులతో చేయమని ప్రెస్ మీట్ పెట్టి మరీ చెప్పాము మీ హయాంలో 52 లేఔట్లు నిర్మిస్తే వాటికి ఎన్ని అనుమతులు ఉన్నాయో చెప్పాలన్నారు అవినీతికి పాల్పడింది మీరా మేమా తేల్చాలన్నారు మీరు చేసిన పాపాలన్నీ పోవాలంటే కాశీకి పోయి గంగా స్నానం చేసి ప్రక్షాళన చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టణ అధ్యక్షులు మల్లికార్జున నాయుడు ,షేక్ జమీర్ భాష, కె ప్రభాకర్రెడ్డి, ఉప్పలమర్తి ప్రభాకర్ రెడ్డి , షేక్ ఖాదర్ భాష శ్రీనివాసులు రెడ్డి ,రావుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భవనాలకు లేవట్లకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి- కలెక్టర్



**మచిలీపట్నం అక్టోబర్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**ముడా పరిధిలో నిర్మించే భవనాలకు లేఔట్లకు తప్పనిసరిగా అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని భవన నిర్మాణాలు, లేఔట్లపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముడా అధికారులను ఆదేశించారు.మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) టౌన్ ప్లానింగ్ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టరేట్లో సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మచిలీపట్నం నగరపాలక సంస్థ, పెడన మున్సిపాలిటీ తో పాటు, సి ఆర్ డి ఏ పరిధి మినహా మిగతా మండలాలు ముడా పరిధిలోకి వస్తాయని, ఈ పరిధిలో నిర్మించే భవనాలకు, లేఅవుట్లకు అనుమతుల మంజూరు ప్రక్రియ కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. భవన నిర్మాణాలకు ప్రాథమిక అనుమతులు ఇచ్చాక ఏవైనా లోపాలు ఉంటే స్టాప్ వర్క్ ఆర్డర్ ఎలా అమలు అవుతుందో కలెక్టర్ ఆరా తీశారు. అనుమతులు పొందిన భవనాలు వారు ఇచ్చిన ప్లాన్ ప్రకారమే నిర్మిస్తున్నారా లేదా సమగ్ర వెరిఫికేషన్ విధానం అమలు చేయాలన్నారు. అనుమతులు లేకుండా నిర్మిస్తుంటే నిబంధనల మేరకు నోటీసులు జారీ చేయడం, అవసరమైన చర్యలు చేపట్టుటకు స్పష్టమైన విధానం అమలు చేయాలన్నారు. ల్యాండ్ కన్వర్షన్ లేకుండా లేఔట్లు వేయకూడదని, లేఔట్ నిబంధనల ప్రకారం 15% మార్టీగేజ్ , 10% ఓపెన్ స్పేస్ ఉండాలని అన్నారు., నగరపాలక సంస్థలో, మున్సిపాలిటీలలో ప్రత్యేక టౌన్ ప్లానింగ్ విభాగం ఉంటుందని, కానీ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ప్రణాళిక కార్యదర్శులు ఉంటారని, వీరికి భవన నిర్మాణాలు, లేఔట్ల అనుమతులపై వర్క్ షాప్ నిర్వహించి అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్, ముడ విసి ఇంచార్జ్ గీతాంజలి శర్మకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు, డిపిఓ జె అరుణ, ముడా ప్లానింగ్ అధికారి డి. శాంతిలత, ముడ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవిశంకర్, ఐ. పద్మావతి, నగరపాలక సంస్థలో టీపిఓ కె శ్రీహరి ప్రసాద్, యూనియన్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## బద్దెవోలులో భూ సమస్యలపై గ్రామసభ



**కలువాయి అక్టోబర్ 24 (వార్తాప్రభ)** మండలం లోని బద్దెవోలు గ్రామంలో భూసమస్యల శాశ్వత పరిష్కారానికి మండల రెవిన్యూ అధికారులు గురువారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రీసర్వే పూర్తి అయిన గ్రామాలనుండి ఇంకనూ భూసమస్యలు వస్తున్న నేపథ్యంలో ఈ రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామం లోని రైతులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ కి అర్జీ లను ఇవ్వడం జరిగింది.రైతులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి సమస్యలను త్వరలోనే పరిస్కరిస్తామని తహసిల్దార్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారి శ్యామ్ సుందర్ రాజు, రీసర్వే డి టి మంజుల , మండల సర్వేయర్ , వి ఆర్ ఓ కరుణాకర్, వి ఆర్ ఎ , గ్రామం లోని రైతులు మరియు ప్రజలు పాల్గొన్నారు

## అక్షర సత్యాలు -ఆణిముత్యాలు




ఎంత అందమున్నా
ఫాయిదా ఏమున్నది?
సొగసైన గురవింద
మేనుకు మచ్చ ఉన్నది!
ఎంత వారికైనా
ఏదో ఒక లోటు!
లేకుంటే ఉండును
గర్వానికి చోటు!
అందాల గులాబీకి
ఒళ్ళంతా ముళ్లే!
లేకుంటే దానికి
అణువణువునా పొగరే!
ఎగసిపడే అలలకు
ఒక్కింత అహమే!
నిద్రలోని కలలకు
కరుగుదల నిజమే!
సుగుణమే లేకున్న
ఎంత ఉన్నా సున్న
ఈ సత్యం తెలుసుకో!
ఓ బంగారు కన్న!!
కలిగియున్న వినయము
జీవితాన విజయము
కష్టించే తత్వము
చవి చూచును ఫలితము

**-గద్వాల సోమన్న**,9966414580

## త్రిముఖ దుర్గాదేవి, పర్గు లేశ్వర స్వామి సన్నిధిలో ఆకుపాటి దంపతులు



**సి ఎస్ పురం అక్టోబర్ 24 వార్తా ప్రభ ప్రతినిధి** ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం సి ఎస్ పురం మండలంలోని ప్రముఖ పర్యాటక పుణ్యక్షేత్రం త్రిముఖ దుర్గాదేవి, పర్గు లేశ్వర స్వామి సన్నిధిలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు వెంకట నరసయ్య, సుధాకర్ ఆకుపాటి వెంకటేష్ దంపతులను పట్టు వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఉచిత ఇసుక అందక భవన నిర్మాణ కార్మికులు పస్తుల అవస్థలు

**బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు**




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన ఉచిత ఇసుక విధానం అమలు గాక, పనుల్లేక బిల్డింగ్ నిర్మాణ కార్మికులు పస్తులు వుండే దుస్థితి నెలకొందని, దీన్ని నుంచి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు తెలిపారు. కొత్తపేటలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్లో గురువారం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) విజయవాడ పశ్చిమ-1 జోన్ కమిటీ అధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పిల్లి నరసింహారావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన విధంగా ఎక్కడా ఉచిత ఇసుక అందటం లేదని, ట్రాక్టర్ ఇసుకను రూ.7 వేలు నుండి రూ.8 వేలకు కొనాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. సొంతానికి ఎవరైనాసరే ఉచితంగా ఇసుక ట్రాక్టర్లతో తీసుకువెళ్ళవచ్చని ప్రభుత్వం ప్రకటించినా ఇసుక మాఫియా దాదులు యదేచ్ఛగా సాగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం తీరు ప్రకటనలకే పరిమితం కానీ అమల్లో మాత్రం శూన్యమన్నారు. మాఫియా చేతుల్లోనే అనధికారికంగా ఇసుక లావాదేవీలు సాగుతున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా పస్తులు ఉంటున్న భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించాలంటే ఉచిత ఇసుక విధానాన్ని పూర్తి సన్నాహాలతో, చిత్తశుద్ధితో సత్వరమే అమలు చేయాలని, ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని పిల్లి నరసింహారావు కోరారు. 1214 జీఓను రద్దు చేయాలని, సంక్షేమ పథకాలను అమలు చేయించే విధంగా సంక్షేమ బోర్డును పని చేయించాలని కోరారు. జిల్లాలో ఇసుక క్వారీలన్నీంటినీ తెరిపించాలని, ఉచితంగా ఇసుక ఇవ్వాలని, మున్నేరు వాగుల్లో ఇసుక తవ్వకాలకు స్థానికులకు అవకాశం ఇవ్వాలని, వరద బాధితులైన బిల్డింగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్. సుబ్బారెడ్డి, ఇ.వి. నారాయణ, సూరా శ్రీను, జానీ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల కులగణన, రాజ్యాధికారం జరగకపోతే సర్కారుల పునాదులు కదులుతాయి

● బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ డా పూర్ణచంద్ర రావు ● రానున్న రోజుల్లో వాడవాడల్లో పార్టీ పోరాటాల బాట, కమ్మలు, రెడ్లు మా ఘోష అర్థం చేసుకోవాలి



**విజయవాడ అక్టోబర్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**మొన్న మహాధర్నా నిర్వహించాము, కులగణనపై మా పోరాటం ఇక తీవ్రం తరం చేయడానికే నిర్ణయించుకున్నాము. ఇందులో భాగంగా పార్టీ బీసీ సంఘాలతో కలిసి సమన్వయ కమిటీ ఏర్పాటు జరిగింది. ఇక సమీప భవిష్యత్తులో వాడవాడలా, గ్రామా గ్రామాన, కొండా, కోన, ఊరు, పట్నం అన్ని చోట్ల కులగణన పోరు హెూరుగా మారనుందని బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ మాజీ డీజీపీ డా పూర్ణచంద్ర రావు తెలియజేసారు. గురువారం విజయవాడలోని బీసీసంఘాల సమన్వయ కమిటీ ఏర్పాటు సందర్భంగా వారు మీడియాని ఉద్దేశించి ఇలా అన్నారు: :అటు తెలంగాణాలో బీసీల డిమాండుకు తలవొగ్గి ప్రభుత్వం కులగాణపై చర్యలకు ఉపక్రమించింది. కానీ ఆంధ్ర ప్రదేశ్ లో బీసీల సర్కారు అని గొప్పలు చెప్పుకునే సర్కారుకు మాత్రం చీమ కుట్టినట్టు లేదు. నయాపైసా ఖర్చు లేకుండా బీసీ రక్షణ చట్టం, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు, ఎందుకు కల్పించలేరు? అందుకే ఇక కులగణన ఉద్యమరూపం దాల్చే విధంగా వాడవాడలా, గ్రామశతిలో సమన్వయ కమిటీల ద్వారా పోరాటాలను రూపొందిస్తున్నాము. మా రెడ్డి, కమ్మ సోదరులకు కూడా ఈ సందర్భంగా పిలుపునిస్తున్నాము, మమ్మల్ని మీతోపాటుగా రాజ్యాధికారంలో భాగం చేసుకోండి. క్యాపిటలిస్టు రాజకీయాలకు తలవొగ్గి చేసే పాలనలు ఎక్కువ రోజులు నిలవవు. ఒక మాజీ పోలీసు అధికారిగా కాదు, ఒక గుండెలు మండిన దేశ పోరునిగా చెప్తున్నా, ఇదే కొనసాగితే మీ ప్రభుత్వాల పునాదులు పెకిలించే రోజులు దగ్గరలోనే ఉన్నాయ్. కాబట్టి కులగణన చేయండి. పెరుగుతున్న పేదరికాన్ని ఇష్యూ చేయని, డైవర్షన్ పాలిటిక్స్ కాదు.రోజుకు 70 మంది మిల్లియనీర్లు మనదేశములో పుట్టుకొస్తున్నందుకు ఆనందపడాలో లేక 60 కోట్ల ప్రజల ఆస్థి 16 బిలియనీర్ల ఆస్తికి సమానమై ఉందని బాధపడాలో మనమే నిర్ణయించుకోవాలి. ధనవంతులపై వెల్త్ టాక్స్ రద్దు చేసే ప్రభుత్వాలు పేదలకు ఏమి చేస్తున్నాయో అర్థం చేసుకోవాలి.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బక్క పరంజ్యోతి మాట్లాడుతూ, బీసీ సమన్వయ కమిటీ , బహుజన సమన్వయ కమిటీ లు ఇకపై కలిసి పనిచేస్తాయి. బహుజన సమాజ్ పార్టీ చొరవ తీసుకొని పార్టీలకతీతంగా ,సంఘాలకతీతంగా అన్ని సంఘాల వాళ్ళని అన్ని పార్టీల నాయకులు ఉన్నటువంటి బీసీ నాయకులు అందర్నీ కూడా సంఘటితపరిచి ఇంతకుముందే ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇక ముందు అటు కులగణన, ఇటు బీసీల హక్కుల సాధన, ఇటు బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమాల ద్వారా పార్టీ సంస్థాగతంగా బలపర్చుకుని సాగుతాం మన్నారుఈ కార్యక్రమంలో బహుజన బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# హిందీ ఉపాధ్యాయ ఖాళీలను భర్తీచేసేందుకు చర్యలు

-కేంద్రమంత్రి కె.రామ్మోహన్‌నాయుడు





**విజయవాడ : అక్టోబర్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**రాష్ట్రప్రభుత్వంతో మాట్లాడి ఖాళీగా ఉన్న హిందీ ఉపాధ్యాయ,అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని కేంద్ర పౌర విమానాయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరి, హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి, ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారసభ హైదరాబాద్ అధ్యక్షుడు సి.ఎల్.నాయుడు తదితరుల బృందం విజయవాడలో కేంద్రమంత్రిని కలిసి వినతిపత్రం అందజేసింది.రాష్ట్రంలో ప్రాథమిక స్థాయి 1వ తరగతి నుంచి దేశ అధికార భాష హిందీని అభ్యసించే విధంగా హిందీ భాషను ఒక పాఠ్యాంశంగా చేర్చాలని, అలాగే గత ప్రభుత్వం రాష్ట్రంలోని హిందీ పండిత శిక్షణ కళాశాలలో ప్రవేశాలను ఆపి వేసిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం హిందీ పండిత శిక్షణ కళాశాల ప్రవేశాలు 2024-2025 ఎల్.పి.సెట్ నోటిఫికేషన్ ను విడుదల చేయాలని హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడే కళాశాలలకు ప్రత్యేకం గా నిర్వహించడం కోసం అనుమతి ఇవ్వాలని కోరారు.తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత నారా చంద్రబాబు నాయుడు మెగా డిఎస్సీ నిర్వహణకు మొదటి సంతకం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడే పాఠశాలలో ఉపాధ్యాయ : విద్యార్థి నిష్పత్తి ఆధారంగా మిగతా సబ్జెక్టుల ఉపాధ్యాయులు సమానంగా వుండే విధంగా హిందీ ఉపాధ్యాయుల నియామకాలను జరపాలని, రాష్ట్రం లోని ఒక్క మోడల్ స్కూల్స్ నందు కూడ ఇంతవరకు ఒక్క పి.జి.టి. హిందీ పోస్టు కూడ భర్తీ చేయలేదని మంత్రి కి విన్నవించారు.చాలా వెల్ఫేర్ స్కూల్స్ నందు పి.జి.టి. హిందీ పోస్టులు లేవని, రాష్ట్రంలో ఇంటర్, డిగ్రీ కళాశాలలో హిందీ అధ్యాపకుడు లేనందున ఇంటర్, డిగ్రీలలో, ఇంటర్‌మీడియట్ స్థాయిలో దేశ అధికార భాష హిందీని విద్యార్థులు చదివే అవకాశమే లేకుండా పోయిందని, దేశ అధికార భాష హిందీని పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు ప్రావీణ్యత, పట్టు సాధిస్తే దేశంలోనే కాకుండా విదేశా లలో కూడ వారు ఉద్యోగ,ఉపాధి అవకా శాలు పొందడంలో ముందంజలో వుంటారని గుర్తుచేశారు.ప్రభుత్వం హిందీ పండిత శిక్షణ కళాశాల ప్రవేశాలు 2024-2025 ఎల్.పి.సెట్ నోటిఫికేషన్ ను విడుదల చేయాలని కోరారు.హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడే కళాశాలలకు ప్రత్యేకంగా నిర్వహించడం కోసం ఇవ్వాలని కోరగా ఆయన రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు.హిందీ శిక్షణా కాలేజీల పున: ప్రారంభానికి చర్యలు తీసుకుంటానని కేంద్ర పౌర విమానాయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. అనంతరం వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి టి.జి.భరత్, విద్యాశాఖా కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ కమీషనర్ విజయ రామరాజు గారికి వేరు వేరుగా హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరి, హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారసభ హైదరాబాద్ అధ్యక్షుడు సి.ఎల్.నాయుడు బృందం విన్నవించడం జరిగినది.దీనికి మంత్రులు, విద్యాశాఖ అధికారులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖామంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్ళి తగిన న్యాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందీ ప్రచారసభ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు రామారావు, సి.రమాదేవి, రవిప్రసాద్ రెడ్డి, ఆఫీసు సెక్రటరీ వెంకటేశ్, ఇంతియాజ్ తదితరులు పాల్గన్నారు.

# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ నిర్వహణ- రూరల్ ఎస్సై మారుతి



**వేములవాడ, అక్టోబర్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)** పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో గురువారం విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతీ తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ ఐ విద్యార్థుల కు పోలీస్ శాఖలో అమలు అవుతున్న ఆధునాథ సాంకేతిక పరిజ్ఞానం, రిసెప్షన్ విధులు, ఫింగర్ ప్రింట్,బ్లూ కోల్ట్, డయల్ 100, షీటీం, భరోసా సెంటర్ గంజాయి కిట్ పని తీరు, పోలీస్ శాఖలో ఉపయోగిసస్తున్న ఆయుధాలు, పోలీస్ రికార్డ్స్,పోలీస్ స్టేషన్ పని తీరుపై అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సోమిరెడ్డిపై నిప్పులు చెరిగిన మండల వైసీపీ నాయకులు..



**పొదలకూరు అక్టోబర్ 24 (వార్తాప్రభ)** మండలంలో స్థానిక వైసీపీ కార్యాలయంలో వైసీపీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గతంలో మీరు సియంఈవై మినిస్టర్ గా ఉన్నప్పుడు క్రికెట్ కిట్లు అమ్ముకున్నటువంటి చరిత్ర మీది అలాగే మీరు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రైతు మిల్లార్ల దగ్గర ముడుపులు తీసుకొని రైతుల విడిచినటువంటి చరిత్ర మీది అలాగే రైతు రథాలను కూడా అప్పనంగా కొట్టేసినటు వంటి చరిత్ర మీది అలాగే మా నాయకుడు ఎంతో చిత్తశుద్ధిగా ప్రజా సమస్యల పట్ల ఎంతో అవగాహన ఉందో నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసమస్ పరిష్కారానికి కృషి చేస్తామంటే మీరు మాత్రం అవినీతి మీద యుద్ధం చేయకుండా అవినీతికి పాల్పడుతూ ప్రజా సమస్యల పట్ల ధ్రష్టి పెట్టకుండా దాచుకో దోచుకో అనే నినాదానికి బ్రాండ్ అంబాసిడర్ గా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఉండడం సర్వేపల్లి ప్రజలు చేసుకున్న కర్మ సిద్ధార్థమని నాయకుల పేర్కొన్నారు. 52 అక్రమ లేఔట్ అంటున్నారు ఈరోజు స్వర్ణ లేఔట్ గురించి మాట్లాడారు స్వర్ణ లేఔట్ కు సంబంధించి అమ్మింది మావాళ్లు కొన్నది ఎవరు మీ వాళ్లే కదా మీ దగ్గర ఉన్నారు కదా వాళ్ళ మీద కేసులు పెట్టారు కదా వాళ్ళు ఈరోజు మంచోళ్ళారా మీ ఆదరణ లోకి వస్తే మాత్రం వాళ్ళు మంచోళ్ళు మీకు ముడుపులు ఇస్తే మాత్రం వాళ్ళు మంచోళ్ళు లేకుంటే చెడ్డోళ్ళు ఈరోజు మా నాయకుడు ఉన్నారు కదా వాళ్ళ మీద విచారణ జరిపి నిజాలు నిర్భయంగా వెల్లడించండి అవినీతికి ఎవరైతే పాల్పటం వల్ల సస్పెండ్ చేయండి అధికార మీ చేతిలో ఉంది కదా పొలాలు అలాగే అసైన్మెంట్ అసైన్మెంట్ కి అసైన్మెంట్ పొలాలకు సంబంధించి మా నాయకుడు ఏదో లేని వాళ్ళకి ఉన్న విధంగా లేని వాళ్ళకి అనుభవంలో లేని వాళ్ళకి ఇచ్చారని మీరు మీ అనుచరుగను బుధవారం విలేకరుల సమావేశం పెట్టి మరీ వాదిస్తున్నారు కదా మీకు దమ్ము ధైర్యం ఉంటే ఆ 52 లేఔట్ల మీద ఎంక్వయిరీ చేయడానికి మీరు సిద్ధమా అలాగే నక్కకి నాకు లోకానికి తేడా ఉందని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తెనాలి నిర్మల వాకాటి శ్రీనివాసులు రెడ్డి షేక్ అంజాద్ రమణారెడ్డి గుంజి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన జంక్షన్ లలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోండి

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో ట్రాఫిక్ పోలీస్ అధికారులతో ట్రాఫిక్ సంబంధిొచిన అంశాలపై సమావేశం నిర్వహించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రధాన జంక్షన్ల వద్ద, ట్రాఫిక్ నియంత్రణకు మరియు ఇతర ట్రాఫిక్ సమస్యలను పోలీస్ అధికారులు కమిషనర్ కి వివరించగా, విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని, ట్రాఫిక్ నియంత్రణకు, ప్రజల శ్రేయస్సు కొరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఎటువంటి అంశాలు ఉన్న దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ అన్నారు. ట్రాఫిక్ పోలీస్ వారు వివరించిన సమస్యను విజయవాడ నగర పాలక సంస్థ అధికారులు పరిశీలించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్నకుమార్, పోలీసు ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, బాల మురళీకృష్ణ, రమేష్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరిండెంటింగ్ ఇంజనీర్స్ పి సత్యనారాయణ, పి సత్యకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ కచేరి పేటలో ఉన్న బ్రాందీ షాప్ వెంటనే తొలగించాలి.

## శ్రామిక మహిళలు డిమాండు



**కాకినాడ అక్టోబర్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**కాకినాడ కచేరి పేట నందు ఉపాధ్యాయ సంగం బిల్డింగ్ దగ్గరలో ఉన్న బ్రాందీ షాపును తొలగించాలని డిమాండు చేస్తూ శ్రామిక మహిళలు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. నిరంతరం ఈ రోడ్డు మార్గంలో పయనిస్తున్న మహిళలకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి ఈ బ్రాందీ షాపును తక్షణం తొలగించాలని అన్నారు. ఉపాధ్యాయులు ఉదయం,సాయంత్రం డ్యూటీలకు వెళ్లి వచ్చేటప్పుడు తమ వాహనాలను యుటిఎఫ్ బిల్డింగు నందు పెట్టుకొని తమ విధులకు దూర ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుంది అలా వెళ్లే క్రమంలో యుటిఎఫ్ ఆఫీసు వద్దకు వచ్చేసరికి ఈ బ్రాందీ షాపులో మందు బాబులు మద్యం బాగా సేవించి రోడ్డుకు అడ్డుగా మహిళలు వెళ్లడానికి ఇబ్బంది పడే విధంగా చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారుల దృష్టికి ఈ మద్యం దుకాణం ఈ ప్రాంతం నుంచి తరలించాలని పలుమార్లు విన్నవించడం జరిగిందని అధికారులు కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ అధికారులు జిల్లా యంత్రాంగం దీనిపై దృష్టి సారించకపోతే అవసరమైతే ఉద్యమం చేపట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మహిళా నాయకురాలు దేవి, నసీఫా, భువనేశ్వరి, అప్సరి జహరి, నర్ల ఈశ్వరి శ్రామిక మహిళా శాఖ నాయకురాలు సిహెచ్ వేణి,ఐద్వా నాయకురాలు భూలక్ష్మి, రాణి మొదలైన వారు పాల్గొన్నారు.

# టీకాల ద్వారా పోలియోను నివారించడం మన భవిష్యత్ ను కాపాడుకోవడం

-డాక్టర్ శ్రీనివాస్ కళ్యాణి , ప్రొఫెసర్ ఆఫ్ పిడియాట్రిక్స్ , కిడ్స్ క్లినిక్, హైదరాబాద్



**హైదరాబాద్ , అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతదేశంలోని మేఘాలయలో ఇటీవల బయట పడిన పోలియో కేసు నేపథ్యంలో, ఈ ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా, పోలియోమైలిటిస్ వల్ల కలిగే నిరంతర ముప్పును గుర్తించడం చాలా అవసరం. పోలియో, ఒక తీవ్రమైన వైరల్ అంటువ్యాధి. ప్రధానంగా ఐదేళ్లలోపు పిల్లలను ప్రభావితం చేస్తుంది. ఇది కోలుకోలేని పక్షవాతం మరియు కొన్ని సందర్భాల్లో మరణానికి దారితీస్తుంది. దశాబ్దాలుగా పురోగతి ఉన్నప్పటికీ, ఈ వ్యాధి ప్రపంచ ఆరోగ్యానికి ముప్పుగా మాత్రం మిగిలిపోయింది, ముఖ్యంగా పోలియో రహిత భారతదేశం వంటి దేశాలలో ఇది మరలా రాకుండా నివారించడానికి అప్రమత్తంగా ఉండాలి.డాక్టర్ శ్రీనివాస్ కళ్యాణి , ప్రొఫెసర్ ఆఫ్ పిడియాట్రిక్స్ , కిడ్స్ క్లినిక్, హైదరాబాద్ వారు మాట్లాడుతూ,"పోలియో నిర్మూలన అనేది కమ్యూనిటీ నేతృత్వంలో సాధించిన విజయం. అయినప్పటికీ మనం విశ్రమించకూడదు. ప్రజా ఆరోగ్య కార్యక్రమాలు కొనసాగించటం ద్వారా టీకాల ఆవశ్యకత, ఆరోగ్య పరీక్షల ప్రాధాన్యత తెలపాలి " అని అన్నారు.భారతదేశం యొక్క 12-సంవత్సరాల పోలియో-రహిత విజయం ఒక అసాధారణ ప్రజారోగ్య విజయం, ఇది విస్తృతమైన రోగనిరోధక ప్రచార ప్రయత్నాల ద్వారా సాధ్యమైంది. ఇదే విషయమై డాక్టర్ శ్రీనివాస్ వివరిస్తూ, "భారతదేశంలో పోలియో నిర్మూలించబడినప్పటికీ, కొనసాగుతున్న ప్రభుత్వ విద్య చాలా ముఖ్యమైనది. చాలా మంది తల్లిదండ్రులు ఇప్పటికీ పోలియో యొక్క లక్షణాలను లేదా దీర్ఘకాలిక పరిణామాలను పూర్తిగా అర్థం చేసుకోలేరు. ఈ వ్యాధి తిరిగి రాకుండా చూసుకోవడానికి అవగాహన కీలకం" అని అన్నారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ అడ్వైజరీ కమిటీ ఆన్ వ్యాక్సిన్స్ అండ్ ఇమ్యునైజేషన్ ప్రాక్టీసెస్ సిఫార్సు చేయబడిన టీకా షెడ్యూల్‌ను ఖచ్చితంగా అనుసరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. ఇందులో నోటి ద్వారా పోలియో వ్యాక్సిన్ 6, 10 మరియు 14 వారాలలో నిష్క్రియాత్మక పోలియో వ్యాక్సిన్ 16-18 నెలలలో మరియు మళ్లీ 4-6 సంవత్సరాలలో బూస్టర్‌లు వేయించాలి.. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "పోలియోపై పోరాటం సమిష్టి చర్య యొక్క శక్తిని ప్రదర్శించింది. ఆరోగ్య కార్యకర్తల నుండి స్థానిక సంఘాల వరకు అందరూ తమ వంతు కీలక పాత్ర పోషించారు. ఈ విజయాన్ని నిలబెట్టుకోవడం కోసం వివిధ విభాగాల వ్యాప్తంగా సహకారాన్ని కొనసాగించడం కీలకం" అని అన్నారు.

# మాన్యువల్ పద్ధతిలోనే ఇసుక తవ్వకాలు

జెసిబి, ప్రొక్లైన్ వంటి యంత్రాలను ఉపయోగించడానికి అనుమతులు లేవు-జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం అక్టోబర్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)**జిల్లాలో ఇసుక తవ్వకాలు మాన్యువల్ పద్ధతిలోనే చేపట్టాలని, తవ్వకాలకు జెసిబి, ప్రొక్లైన్ వంటి యంత్రాలను ఉపయోగించడానికి ఎలాంటి అనుమతులు లేవని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వాహన రవాణాదారులకు స్పష్టం చేశారు.గురువారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ లోని మీకోసం సమావేశపు మందిరంలో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ఇసుక తవ్వకాలపై రవాణాదారులతో సమావేశమై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని ఇసుక రీచ్ ల్లో జెసిబి, ప్రొక్లైన్ వంటి యంత్రాలను ఉపయోగించడానికి వీల్లేదని, కేవలం మనుషులతో (మాన్యువల్) తవ్వకాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి ఉదాసీనత ఉండదని, నిబంధనలను ఉల్లంఘించిన వారి యంత్రాలను సీజ్ చేసి ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, ఇదే విషయాన్ని ఇతర రవాణాదారులకు సమాచారం అందించాలని సూచించారు.

# క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలి




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళలు క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలని అమెరికన్ అంకాలజీ వైద్యనిపుణురాలు డాక్టర్ అనీలా పాటిబండ్ల అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్, అమెరికన్ అంకాలజీ సంయుక్త ఆధ్వర్యంలో అంబాపురం గ్రామంలో రొమ్ము క్యాన్సర్‌పై స్థానిక మహిళలకు అవగాహనా సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనీలా పాటిబండ్ల మాట్లాడుతూ మారుతున్న జీవన శైలితో పాటుగా కొన్ని జన్యుపరమైన అంశాల కారణంగా చాలా వరకూ క్యాన్సర్ వ్యాధులు వస్తున్నాయన్నారు. క్యాన్సర్‌ను ముందుకు గుర్తించినట్లయితే చక్కని వైద్యంతో దానిని నివారించేందుకు అవకాశముంటుందన్నారు. అయితే ప్రతి మహిళా ఆయా అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రొమ్ము క్యాన్సర్ ఎందుకు వస్తుంది, ఏఏ సమయాల్లో నిర్ధారణ చేసుకోవాలి, పరీక్షలు చేసుకోవాలనే అంశాలను ఆమె వివరించారు. కార్యక్రమంలో స్టడీ సెంటర్ కన్వీనర్ వీ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనలతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నగర పోలీసుల చూపు

డ్రోన్ల వినియోగంతో ట్రాఫిక్ రద్దీ, నియంత్రణ చర్యలు






**విజయవాడ పశ్చిమఅక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు వినూత్నంగా ఆలోచించి ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించుకుని లైవ్ డ్రోన్ కెమెరాల (లైవ్ డ్రోన్ ఇంటిగ్రేటెడ్ టు కమాండ్ కంట్రోల్‌లి) ద్వారా ట్రాఫిక్ రద్దీని ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ నుంచి అధికారులు పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇస్తూ ట్రాఫిక్ నియంత్రించడం జరుగుతుంది.విజయవాడ ట్రాఫిక్ పోలీసులు వినూత్నంగా టెక్నాలజీని ఉపయోగించుకుని ట్రాఫిక్ ను నియంత్రించడానికి లైవ్ డ్రోన్ కెమెరాల ద్వారా సమయత్నం జరుగుతుందని పోలీసులు తెలిపారు. ముఖ్యంగా బిజీ సమయాలలో వారధి, రామవరప్పాడు, బెంజ్ సర్కిల్, మహానాడు జంక్షన్, ప్రకాశం బ్యారేజ్ ఈ ఐదు ఏరియాలలో డ్రోన్స్ ఎగరేసి అదే సమయంలో కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తూ ఎక్కడైనా ట్రాఫిక్ అంతరాయం ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం చేరవేసి క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముమ్మందు క్రైమ్ కేసులలో కూడా ఈ విధంగా ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సి పి వివరించారు.

# అమరవీరుల సంస్కరణ దినోత్సవ సందర్భంగా యువకుల రక్తదానం



**కంచికచర్ల అక్టోబర్ 24 (వార్తాప్రభ ప్రతినిధి)** కంచికచర్ల ఓసి క్లబ్ లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో అక్షర స్కూల్ కరస్పాండెంట్ కాసరగడ్డ రామారావు, క్రైమ్ ఇండియా రిపోర్టర్ గౌస్ ఆధ్వర్యంలో వీరులపాడు మండల యువకులు రక్తదానం చేశారు రక్తదానానికి సహకరించిన గౌస్ ను రక్తదానం చేసిన యువకులను వీరులపాడు ఎస్సై అభినందించారు.

